మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
17-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 289
పేజీలు : 10

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, శుక్రవారం, తిథి. చవితి ఉ.11.03 వరకు, నక్షతం: పూర్వాషాడ, ఉ:02.17 వరకు, వర్జ్యం: ఉ.08.54-10.25 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.39-09.24 వరకు, రాహుకాలం: ఉ.10.37-12.00 వరకు

భూ వాతావరణంలోకి చంద్రయాన్-3

నియంత్రణ కోల్పోయిన క్రయోజనిక్ పైభాగం

బెంగళూరు, నవంబర్ 16 : చంద్రయాన్-3ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిన లాంచ్ వెహికల్ ఎల్‌వీఎం3 ఎం4లోని క్రయోజనిక్ పైభాగం నియంత్రణ కోల్పోయి.. ..మిగతా 2లో

తెలంగాణను బంగారంలా కాపాడుకోవాలి

ఒకప్పుడు నర్సాపూర్‌కు మంచి నీళ్లు రాకపోయేది

కోమటిబండ నుంచి మంచినీళ్లు తీసుకొచ్చాం

పిల్లుట్ల కాలువ పూర్తయితే వజ్రపు తునకలా నర్సాపూర్

రెండు నదుల మీ చెక్ డ్యాంలు కట్టొద్దని బ్యాన్ పెట్టిండ్రు

హల్దీ వాగుతో ఎండకాలంలో మత్తళ్లు దుంకుతున్నాయి

బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి

నర్సాపూర్‌లో అనేకమైన బాధలు తీరాయి

మరింత అభివృద్ధికై బీఆర్ఎస్‌ను గెలిపించాలి

మదన్ రెడ్డి గౌరవప్రదమైన పదవిలో ఉంటారు

నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

అసైన్డ్ భూములపై కాంగ్రెస్ అసత్య ప్రచారాలు

కాంగ్రెసోళ్లు అబద్ధాలు చెప్పటంలో పెద్ద మొనగాళ్లు

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



నర్సాపూర్, నవంబర్ 16 (మనం న్యూస్): ఒకప్పుడు నర్సాపూర్ నియోజకవర్గానికి మంచి నీళ్లు రాకపోయేది.. కానీ ఇప్పుడు కోమటిబండ నుంచి మంచినీళ్లు తీసుకొచ్చాం.. ఇప్పుడు మంచినీళ్ల బాధ లేదు.. ఇక పిల్లుట్ల కాలువ ద్వారా సాగు నీరు తీసుకొస్తే, నర్సాపూర్ వజ్రపు తునకలా తయారవుతదని అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మంజీరా నది, హల్దీ నది ఎట్ల ఉండేది కాంగ్రెస్ రాజ్యంలో.. ఎవరన్న పట్టించుకున్నడా..? ఇంకా వాళ్ల తెలివికి ఏం చేసిండ్రు అంటే ఈ రెండు నదుల మీద చెక్ డ్యాంలు కట్టొద్దని బ్యాన్ పెట్టిండ్రు. ఈ రోజు రెండు నదుల మీద చెక్ డ్యాంలు కడితే అవి ..మిగతా 2లో

సీఎం కేసీఆర్ సభలో బుల్లెట్ల కలకలం 2

నేడు ఛత్తీస్‌గఢ్‌లో రెండో విడత పోలింగ్

70 స్థానాలకు జరగనున్న ఎన్నికలు

పశ్చిమరాయ్‌పుర్, నవంబర్ 16 : నక్సల్స్ ప్రభావిత ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రెండో విడతలో 70 స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, సీఎం భూపేశ్ బఘేల్ ప్రచారం చేయగా.. బీజేపీ తరపున ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులు, అసోం సీఎం హిమంత బిస్వాశర్మ ప్రచారం చేశారు. ఇరుపార్టీల నేతలు తమదే గెలుపన్న ధీమాతో ..మిగతా 2లో

చెరువులు మింగిన మల్లారెడ్డి

పేదల గుడిసెలు కూల్చి నిలువనీడ లేకుండా చేశాడు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలను ఆదుకుంటాం

మేడ్చల్ ప్రచారంలో రేవంత్ రెడ్డి హామీ

మేడ్చెల్, నవంబర్ 16 (మనం న్యూస్): చెరువుల పక్కన భూములు కొని.. చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మంత్రిపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలను ఆదుకుంటామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.2,500 అందిస్తామన్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ.400గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200కు ..మిగతా 2లో

తక్షణ కారిడార్లతో పౌర రక్షణ..

న్యూయార్క్ : గాజా స్ట్రిప్‌లో ఇప్పుడు నెలకొన్న పరిస్థితిపై ఐక్యరాజ్య సమితిలో కీలకమైన భద్రతా మండలి ఆందోళన వ్యక్తం చేసింది. పౌరుల ప్రాణాలకు గండం ఏర్పడిన దశలో ఇజ్రాయెల్ హమాస్ పక్షాలు వెంటనే మానవీయకోణంలో వ్యవహరించాల్సి ఉంది. పౌరుల తరలింపు చర్యలకు వీలు కల్పించాలి. గాజాలో తక్షణ మానవీయ సహాయ మార్గాలకు వీలేర్పడాలని పేర్కొంటూ భద్రతా మండలి తీర్మానం ఆమోదించింది. గాజాలో ..మిగతా 2లో

మనం స్కీములు ఇస్తే వారు స్కాములు చేసిండ్రు..!

55 ఏండ్లు పాలించిన దరిద్రపు కాంగ్రెస్‌ను మళ్లీ నెత్తిన పెట్టుకుందామా..?

ఢిల్లీ పాలకులు మనకు అవసరం లేదు

బ్రహ్మాండమైన మన కేసీఆర్ పాలన మళ్లీ తెచ్చుకుందాం

ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం

మన వికారాబాద్‌ను మంచిగా అభివృద్ధి చేద్దాం

భారీ జన సమూహంతో దద్దరిల్లిన వికారాబాద్ మర్పల్లిలో కేటీఆర్ రోడ్ షోలు

వికారాబాద్‌లో విజయవంతంగా కేటీఆర్ రోడ్ షో అడుగున జన నీరాజనాలు

వికారాబాద్,నవంబర్16 (మనం ప్రతినిధి): 55 ఏండ్లు పాలించి కరెంటు ఇవ్వని గుక్కడు నీళ్లు ఇవ్వని ఈ దరిద్రపు కాంగ్రెస్ పాలనను మళ్లీ నెత్తిన పెట్టుకుందామా ఢిల్లీ నాయకులకు అప్పచెప్పి ఆగమవుదామా ..మిగతా 2లో

ఎవడబ్బ సొమ్మని స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లించారు?

పేదల ఇండ్ల కోసం కేంద్రం నిధులిస్తే ఎందుకు నిర్మించలేదు?

రేషన్ మంత్రి గంగులే కదా.. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఎందుకివ్వలేదు?

నేను ప్రజల్ని నమ్ముకుంటే.. గంగుల నోట్ల కట్టలు, సెల్ ఫోన్లను నమ్ముకున్నడు..

బిజెపికి ఓటేసి ఆత్మాభిమానాన్ని నిలబెట్టండి

కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, నవంబర్ 16 (మనం బ్యూరో): కరీంనగర్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కేంద్రంతో మాట్లాడి స్మార్ట్ సిటీ కింద నిధులు తీసుకొస్తే ఎవడబ్బ సొమ్మని బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించింది.. కేంద్ర నిధులతో జరిగే అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప గంగుల కమలాకర్ సాధించిందేమిటి.. పేదల ఇళ్ల నిర్మాణాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు పంపిస్తే.. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికైనా ఇండ్లు నిర్మించిందా..? రేషన్ మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ ఒక్క కొత్త ..మిగతా 2లో

రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం

సొరంగంలోని కూలీల ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పు

టన్నెల్లో ఐదు రోజులుగా ఆ 40 మంది కూలీలు

ఉత్తర్‌కాశీ, నవంబర్ 16 : ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న సొరంగం కుప్పకూలి ఐదురోజులుగా దాదాపు 40 మంది కూలీలు లోపల చావుబతుకుల మధ్య బందీలుగా ఉన్నారు. చార్‌ధామ్ మార్గంలో నిర్మిస్తున్న టన్నెల్ ఆదివారం కూలింది. ఈ సమయంలో కూలీలు పలువురు నిర్మాణ పనులలో ఉన్నారు. చిక్కుపడ్డ కూలీల ..మిగతా 2లో

కాంగ్రెస్‌దే అధికారం..



కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం..

తెలంగాణలో పారే నీళ్లు.. వచ్చే వెలుగులన్నీ మేం కట్టిన ప్రాజెక్టుల వల్లే జరుగుతోంది

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఖమ్మం, నవంబర్ 16 (మనం న్యూస్): నేడు విడుదల చేయబోయే మేనిఫెస్టోలో మరిన్ని కీలకాంశాలు ఉండబోతున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన డిక్లరేషన్లకు అనుగుణంగా మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. తెలంగాణ ఆదాయం పెంపు.. పెరిగిన సంపద ద్వారా పేదలకు సంక్షేమం చేస్తామని ఆయన ..మిగతా 7లో

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు

డిసెంబర్ 30 తరవాత బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉండదు..!

కాంగ్రెస్ గెలుపు ఖాయం

భట్టి సంచలన వ్యాఖ్యలు

7

అభ్యర్థుల్లో.. అలజడి..?

కోవర్టులు.. కొంపముంచేనా..!

ఎవరిని నమ్మాలో తెలియక త్రిశంక స్వర్గంలో నేతలు

తలలు పట్టుకుంటున్న ప్రధాన పక్షాల అభ్యర్థులు

చిత్తశుద్ధితో పని చేయకుంటే విజయంపై తీవ్ర ప్రభావం

వివిధ పార్టీ అభ్యర్థులతో.. మంతనాలు.. బుజ్జగింపులు

అన్ని పార్టీల్లో సైతం ఇదేతంతు

6

బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం

రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..

ఎంపీగా గెలిచిన బండి ఎప్పుడైనా కనిపించారా..?

కాంగ్రెస్ టికెట్ రేట్ ఐదు కోట్లు

దొంగలను నమ్మకుండా... అభివృద్ధిని ఆశీర్వదించండి..

ఎన్నికల ప్రచారంలో మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 16 (మనం న్యూస్) : బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మరోసారి ఘన విజయాన్నందించి, కేసీఆర్‌ను మూడోసారి సిఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ నుంచి తాను నాలుగోసారి ఘన విజయం సాధించడం ఖాయమని, సర్వేలన్నీ ఈ విషయాన్నే ధృవీకరిస్తున్నాయన్నారు. కరీంనగర్ రూరల్ మండలం ..మిగతా 2లో

నేడు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

ప్రజా సంక్షేమం లక్ష్యంగా హామీలు

ఖర్గే చేతుల మీదుగా విడుదలకు సన్నాహాలు

మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు వెల్లడి

7

ధరణి వద్దు అన్న కాంగ్రెస్‌ని

బంగాళాఖాతంలో కలిపేయాలి

నర్సాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్ రావు

మెదక్, నవంబర్ 16 (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో నిర్వహించి ..మిగతా 2లో

రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం

(మొదటిపేజీ తరువాయి)

వెలికితీత అత్యంత క్లిష్టతరం అవుతోంది. వీరిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు రంగంలోకి దింపిన యంత్రం సరిగ్గా పనిచేయలేదు. దీనితో వెంటనే ఇక్కడికి ప్రత్యేక మిషిన్ను రప్పించినట్లు జాతీయ ప్రకృతి వైపరీత్య నిర్వహణ దళం (ఎన్డిఆర్ఎఫ్) చీఫ్ అతుల్ కర్వాల్ గురువారం మీడియాకు తెలిపారు. మరో 15 గంటలలో లోపలి కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువస్తామని, ఈ విశ్వాసం ఉందని వివరించారు. అమెరికాకు చెందిన ఔగెర్ డ్రిల్లు మిషన్ సాయంతో 70మీటర్ల రాతిని కోయడం ద్వారా టన్నెల్లో చిక్కుపడ్డ వారిని బయటకు తీసుకువచ్చే పనులు చేపట్టారు. ఇప్పటికే చాలా వరకూ రాతిని తొలిగించినట్లు వివరించారు. ఇప్పుడు గంటకు కనీసం ఐదు మీటర్ల చొప్పున వాస్తవిక స్పీడ్‌తో మెషిన్ ద్వారా తవ్వకాలు జరుగుతాయని భావిస్తున్నట్లు తెలిపారు. లోపలి కార్మికులకు ఎప్పటికప్పుడు రంధ్రాల ద్వారా ఆహారం, ఆక్సిజన్ పంపిణీ జరుగుతోంది. మిషన్ ద్వారా లోపలికి నిర్దిష్ట కొలతలు (80 ఎంఎం అంటే 2.పైప్ 5 ఫీటును) ప్రవేశపెడుతారు. దీని ద్వారా కార్మికులు పైకి పాకుతూ రావడానికి వీలుంటుంది. ఎవరైనా గాయపడి, కదలలేని స్థితిలో ఉంటే వారి కోసం స్ట్రెచర్స్, నిచ్చెనలు జారవిడిచి వెలికి తీసేందుకు యత్నిస్తామని వివరించారు. సొరంగ నిర్మాణ పనులు సాగుతున్న సమయంలో ఆదివారం పై భాగం కొంత మేర కూలడం ప్రమాదానికి దారితీసింది. లోపల భారీ ఎత్తున రాళ్లు పడటంతో కూలీలు బయటకు రాలేని స్థితి ఏర్పడింది. ఇప్పుడు పరిస్థితిని గమనించి ప్రత్యేక యంత్రాన్ని రప్పించారు. ప్రమాద స్థలిలో పరిస్థితి ఉద్రిక్తంగా, ఉద్విగ్నంగా ఉందని సహాయక అధికారి తెలిపారు. కూలీలను వెలికితీసే మార్గంలో అడ్డంకులు ఏర్పడ్డాయని నిస్సహాయత వ్యక్తం చేశారు.

లోపలి ఇనుపరాడ్లు సహాయక చర్యలకు అడ్డుపడుతున్నాయి. ఇప్పుడు కూలిన టన్నెల్లోకి పంపించే పైపులు కేవలం మూడు అడుగుల వెడల్పు వరకూ ఉన్నాయి. వీటి ద్వారానే లోపల ఉన్న కూలీలు బయటకు రావల్సి ఉంటుంది. లోపలి కూలీలు ఎటువంటి శారీరక గాయాల స్థితిలో ఉన్నారనేది తెలియదు. వీరు ఏ విధంగా బయటకు రాగలుగుతారనేది చెప్పడం ఎవరికి అంతుపట్టని విషయం అయింది. సహాయక చర్యల కోసం ఇప్పటికే థాయ్లాండ్, నార్వేకు చెదిన రెస్క్యూ టీంలను కూడా సంప్రదిస్తున్నారు. ఉత్తరాఖండ్లోని బ్రహ్మకాల్ యమునోత్రి నేషనల్ హైవేపై ఈ నాలుగున్నర కిలోమీటర్ల టన్నెల్ నిర్మిస్తున్నారు. చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా దీనిని తలపెట్టారు. దీని నిర్మాణం పూర్తి అయితే ఉత్తర్కాశీలోని సిల్కయారా దండలగాన్ మధ్య ప్రయాణ దూరం 26 కిలోమీటర్ల మేర తగ్గుతుంది

ధరణి వద్దు అన్న కాంగ్రెస్‌ని బంగాళాఖాతంలో కలిపేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ధరణి వద్దు అన్న కాంగ్రెస్‌ని బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు. మూడు గంటల కరెంట్ చాలు అన్న వాళ్ళని పోలిమెరలు దాటించాలని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. 10 జి మోటార్ అని రేవంత్ రెడ్డి చెబుతాడు ఎక్కడైనా ఆ మోటార్ ఉంటుందా అని మంత్రి హరీష్ రావు అన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడానికీ ఎంలేక బూతులు మాట్లాడుతున్నాయని, మనకి బూతులు కావాలా.. భవిష్యత్ అందించే నాయకులు కావాలా అని ఆయన అన్నారు. రైతుల్ని బిచ్చగాళ్లు అని రేవంత్ రెడ్డి హేళన చేస్తున్నారని, రుణమాఫీ కోసం ఎన్నికల కమిషన్ లేఖ రాశామన్నారు. ఒకవేళ అనుమతిస్తే వారం లోపు మొత్తం రుణమాఫీ చేస్తామని హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మోసం తెలియాలంటే కర్నాటక వెళ్లి చూసొచ్చి ఓటేయాలని హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే వచ్చే జనవరి నుంచే అసైన్డ్ భూములపై ఆంక్షలు తొలగిస్తామన్నారు. దీంతో అవి పట్టా భూములుగా మారతాయని హరీష్ రావు తెలిపారు. కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు బంధు నిలిపివేశారన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతిస్తే రుణమాఫీ డబ్బులు అకౌంట్లలో వేస్తామని.. లేదంటే డిసెంబర్ 3 తర్వాత జమ చేస్తామన్నారు.

ఎవడబ్బ సొమ్మని స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లించారు..?

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ కార్డయినా అందించారా..? అంటూ కరీంనగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు మార్ ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ప్రజల బలాన్ని నమ్ముకుంటే, ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల నోట్ల కట్టలు, సెల్ ఫోన్లను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలంతా ఆలోచించి బిజెపికి ఓటేసి ఆత్మాభిమానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం నగరంలోని కోతిరాంపూర్, మల్కాపూర్ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానికులు హాజరై పూలు చల్లి, తిలకం దిద్ది, హారతులిచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రంతో మాట్లాడి 194 కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తే, వాటిని ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారన్నారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం, కరీంనగర్-వరంగల్, కరీంనగర్-జగిత్యాల రోడ్ల విస్తరణకు తాను నిధులు తీసుకొస్తే బీఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ఫోజులు కొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాదిరిగా తనపైన భూకబ్జా కేసులు లేవని, అవినీతి చరిత్ర లేదని, ఎంపిగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 24 గంటల పాటు శ్రమిస్తున్నానని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడిన తనపై 74 కేసులు పెట్టారని, దేశంలోని ఏ ఎంపిపైనా ఇన్ని కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగరంలోని కోతిరాంపూర్ వాసుల ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తరలిస్తానని హామీనిచ్చారు.

తెలంగాణను బంగారంలా కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు జీవనదుల్లా ఉంటున్నాయి. హల్దీ వాగుకు అయితే కాళేశ్వరం నీళ్లు పోసి ఎండకాలంలో మత్తళ్లు దుంకుతున్నాయి. బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు నర్సాపూర్‌లో మంచీనీళ్లకు బాధలు ఉండే. కోమటిబండ నుంచి మీకు మంచి నీళ్లు వస్తున్నాయి. అనేకమైన బాధలు తీరినయి. ఒకసారి పిల్లుట్ల కాల్వ అయిపోయింది అంటే బ్రహ్మాండమైన నీటి పారుదల వచ్చి నర్సాపూర్ నియోజకవర్గంలో రైతులు మంచి పంటలు పండిస్తరు. వజ్రపు తునకలా తయారవుతుంది. పిల్లుట్ల కాల్వ అయిపోతే నేనొచ్చి కొబ్బరికాయ కొట్టి నీళ్లు తీసుకువస్తాను. ఆ బాధ్యత నాదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కులం, మతం అనే తేడా లేకుండా ముందుకు పోతున్నాం. దౌల్తాబాద్, కాసాలా మున్సిపాలిటీ కావాలని కోరారు. తప్పకుండా చేస్తాం.. అదేమీ గొంతెమ్మ కోరిక కాదు. రంగంపేట మండలం కావాలని కోరారు. దాన్ని తప్పకుండా చేసుకుందాం. కొడిపల్లికి డిగ్రీ కాలేజీ మంజూరు చేశాం. ఐటీఐ తప్పకుండా మంజూరు చేస్తాం. నర్సాపూర్‌లో చాలా చక్కగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. తెలంగాణను బంగారం లాగా కాపాడుకోవాలి అని కేసీఆర్ కోరారు. మదన్ రెడ్డి ఖాళీగా ఉండడు. ఆయన సముచితమైన, గౌరవప్రదమైన పదవిలో ఉంటారు. ఆయన నాకు చిరకాల, పాత మిత్రుడు. ఇవాళ కొత్తగా కాదు. ఆయన ఎమ్మెల్యే కావడానికి నేను ఎన్నో బాధలు పడ్డాను. ఆ విషయాలన్నీ మీకు తెలుసు. సునీతా లక్ష్మారెడ్డి, మదన్ రెడ్డి కలిసి నర్సాపూర్‌ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తరు. సునీతా లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను అని పేర్కొంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. అసైన్డ్ భూములపై అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెసోళ్లు పచ్చి అబద్ధాలు చెప్పటంలో పెద్ద మొనగాళ్లు.. ఈ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదు.. ఇది పూర్తి తప్పుల తడక, అబద్ధం అని కేసీఆర్ స్పష్టం చేశారు. న కాంగ్రెసోళ్లు పచ్చి అబద్ధాలు చెప్పటంలో పెద్ద మొనగాళ్లు. పరంపోగు భూములు, ఎవరికైతే అసైన్‌మెంట్ ఇచ్చామో.. ఎస్సీలు కావొచ్చు, ఎస్టీలు కావొచ్చు, బీసీలు కావొచ్చు. వాటిని గుంజుకుంటున్నాం అని చెబుతున్నారు. ఎవరన్న గుంజుకుంటారా.. ఇంత అబద్ధాలు చెప్పొచ్చునా.. మొన్ననే ఎలక్షన్ల మేం చెప్పినం. మేనిఫెస్టోలో కూడా చెప్పినం. ఈ అసైన్‌మెంట్ ఇచ్చిన భూములకు వారికి అధికారం లేకుండా పోతుంది. మామూళ్లు వారు అయితే అమ్ముకుంటున్నరు.. కొనుక్కుంటున్నరు. వీళ్లకు కూడా కొంతకాలం దాటిన తర్వాత పట్టా ఇవ్వాలని చెప్పినం. దళిత, గిరిజన ఎమ్మెల్యేలు కూడా పట్టాలు ఇవ్వాలని కోరారు. డెఫినెట్‌గా అసైన్డ్ భూములకు పట్టా చేసి హక్కులు వారికే ఇస్తామని మనవి చేస్తున్నా. అవి భూములు ఎవరికి పోవు. ఈ అసత్య ప్రచారాలు నమ్మాల్సిన అవసరం లేదు. ఇది పూర్తి తప్పుల తడక అబద్ధం అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేస్తాం అని చెబుతున్నారు. మేం చెప్పంగ కూడా మాకు ప్రజలు ఓటేసిండ్రు. గ్యారెంటీగా తీసేస్తాం అంటరు. అప్పుడు కేసీఆర్ కూడా చేయగలిగేది ఏం ఉండదు. మీరు ఆలోచన చేయండి. ఇది చిన్నసన్న విషయం కాదు. అరిచేది కాదు. డెఫినెట్‌గా ఇది చాలా సీరియస్ మ్యాటర్. పదేండ్ల నుంచి మేం కష్టపడి, మా తలకాయ పగులగొట్టుకొని, మూడు సంవత్సరాలు కష్టపడి ధరణి తెచ్చాం. రైతుల భూములు సేఫ్‌గా ఉండాలి.. ఈ జుట్లు ముడేసి పంచాయితీ పోవాలని ధరణికి రూపకల్పన చేశాం. లేకపోతే ఇవాళ భూముల ధరలు ఎంత పెరిగినయి తెలంగాణలో. ఇవాళ పెరిగిన ధరలకు ఎన్ని హత్యలు, కొట్లాటలు అయితుండే. ఎన్ని తలకాయలు పగిలిపోతుండే. ఎంత సీరియస్ మ్యాటర్ అయితుండే. ఈ విషయం మీరు ఆలోచించాలి. ఇవాళ మీరు దరఖాస్తు పెట్టకుండా, ఏ ఆఫీసు చుట్టు తిరగకుండా నేరుగా మీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయి. వద్లు అమ్మితే కూడా నేరుగా మీ ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయి. ఇంత మంచి సదుపాయం వస్తే, వాళ్లు ఉన్ననాడు చేయ చేతకాలేదు. వారికి తెలివిలేదు. ఇవాళ మేం చేస్తే దాన్ని తీసేస్తాం అంటున్నారు. కాంగ్రెస్ ఆలోచన సరళి ఈ విధంగా ఉంది. ఏది కావాల్నో మీరు నిర్ణయించాలి అనికేసీఆర్ ప్రజలకు సూచించారు.

సీఎం కేసీఆర్ సభలో బుల్లెట్ల కలకలం

నర్సాపూర్: సీఎం కేసీఆర్ సభలో బుల్లెట్లు కలకలం రేపాయి. అస్లాం అనే వ్యక్తి దగ్గర నుంచి 2 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అస్లాంను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ ప్రసంగం కొనసాగుతుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న అస్లాం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అతని వద్ద నుంచి రెండు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. అస్లాంను విచారిస్తున్నారు.

మనం స్కీములు ఇస్తే వారు స్కాములు చేసిండ్రు..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఆలోచించండని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వికారాబాద్ రోడ్ షోలో అశేష జన సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గురువారం రాష్ట్ర భూగర్భ గనులు పౌర సంబంధాల శాఖ మాత్యులు పట్నం మహేందర్ రెడ్డి, ఎలక్షన్ ఇంచార్జ్, చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి వికారాబాద్ జిల్లా,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు అధికారమిస్తే స్కాములు చేసి గుక్కెడు తాగు నీళ్ళు ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వారంటీ లేని పథకాలు చెప్పి మోసపూరిత ప్రకటనలతో మళ్లీ మనల్ని మోసం చేయడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నమ్మి అధికారం ఇస్తే ఢిల్లీ నాయకుల చేతిలోకి వెళ్లి సుభిక్షంగా ఉన్న తెలంగాణ మళ్లీ ఆగమవుతుందన్నారు. బ్రహ్మాండమైన కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమాలతో దేశంలోనే అత్యున్నత స్థాయిలో ముందుకు వెళుతున్నామన్నారు. పక్క రాష్ట్రాల నుండి నాయకులను తెచ్చుకునే తెలివితక్కువ కాంగ్రెస్ వాళ్లకు అధికారమిస్తే నెత్తికి చేతులు కొట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గతంలో నాయకులు గ్రామాలకు వెళితే బిందెల అడ్డంపెట్టి తంతరేమనిపించే భయం ఉండేదని బిఆర్ఎస్ పాలనలో మంచినీటి సమస్య పరిష్కరించుకున్నామన్నారు. మూడవసారి మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు తెచ్చుకుందామన్నారు. నడుస్తున్న ఎద్దునే పొడుస్తాం కానీ కూసున్న దున్నపోతుని ఏం పొడుస్తాం అలిగిన గులిగినా కారు గుర్తుకు ఓటు గుద్దుడే మళ్లీ మన బిఆర్ఎస్ పాలన తెచ్చుకునుడే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వికారాబాద్ ప్రజల అవసరాలకు అనుగూణంగా జిల్లా చేసి, మెడికల్ కళాశాలను మంజూరు చేసి, కావలసిన అభివృద్ధి పనులు ఎలా అయితే జరుగుతున్నాయో, ఆనంద్‌ను మళ్లీ గెలిపిస్తే వికారాబాద్ మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. సీఎం కేసీఆర్ ద్వారా మాత్రమే మన తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని, మన నాయకున్ని మూడవసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

చామనపల్లి, బహదూర్ ఖాన్ పేటలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలుకగా మంత్రి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ 2009 ఎన్నికలకు ముందు చొప్పదండి నియోజకవర్గంలో ఉన్న చామన్ పల్లి... 2009 ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గంలో కలిసిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ఇక్కడికి వచ్చినప్పుడు రోడ్లు, తాగు నీరు లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు పొలాల వద్ద పడిగాపులు కాసి పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నాయని పేర్కొన్నారు. కానీ పదేళ్ల స్వయంపాలనలో కోట్లాది రూపాయలతో పల్లెలు అభివృద్ధి చేశామని తెలిపారు. కాళేశ్వరం నీటితో పల్లెలు సస్యశ్యామలం అయ్యాయని గంగుల అన్నారు. పచ్చని తెలంగాణ లో చిచ్చు పెట్టాలని బిజెపి ముసుగులో కిరణ్ కుమార్ రెడ్డి, జనసేన ముసుగులో పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ ముసుగులో షర్మిల, కెవిపిలు హైదరాబాద్‌లో అడ్డా వేశారన్నారు. కెసిఆర్‌ను ఓడించి తెలంగాణ సంపదను దోచుకెళ్లాలని చూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అన్నారు. తెలంగాణను దోచుకునేందుకు కెసిఆర్‌ను ఓడగోట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ఒక్క ఓటు తప్పు జరిగితే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. మన తాతలు చేసిన తప్పుకు 40-50 సంవత్సరాల దారిద్ర్యాన్ని చూశామని, మళ్ళీ తప్పు జరిగితే మన పోరగాళ్ళ నోట్లో మన్ను కొట్టినట్టు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రోళ్లు చెప్పినట్టే కాంగ్రెస్ బిజెపిలు వింటాయని, వారికి అధికారం కట్టబెడితే మరోసారి దోచుకుని గుడ్డిదీపం చేస్తారని తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దు... ఆగం చేయొద్దు అని కోరారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు అమ్ముకుంటే ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఐదు కోట్లు పెట్టి కొనుక్కున్నాడని ఆరోపించారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత ఎప్పుడైనా కనిపించారా..? మన కష్టాలు పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి కోసం రూపాయి తేలేదని తాను మాత్రం మీ బిడ్డగా మీ మధ్యే ఉన్నానని గుర్తు చేశారు. విలువైన ఓటు వృధా చేయొద్దని, దొంగలకు ఓటు వేయొద్దని మచ్చలేని మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. తనను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

నేడు ఛత్తీస్‌గఢ్‌లో రెండో విడత పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్య గట్టి పోటీ నెలకొన్న ఛత్తీస్‌గఢ్‌లో రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈనెల 7న 20 స్థానాలకు తొలి విడత ఓటింగ్ జరగ్గా.. శుక్రవారం మిగతా 70స్థానాలకు రెండో విడత పోలింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90శాస నసభ స్థానాలు ఉండగా.. ఈనెల 7న 20నియోజకవర్గాల్లో తొలివిడత పోలింగ్ జరిగింది. 22 జిల్లాల పరిధిలో ఉన్న మిగతా 70స్థానాలకు శుక్రవారం ఓటింగ్ జరగనుంది. రెండో విడతలో 958మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అందులో 827మంది పురుషులు కాగా, 130 మంది మహిళలు, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నారు. మొత్తం 1,63,14, 479 మంది ఓటర్లు ఉండగా.. వారిలో 81,41,624 మంది పురుషులు, 81,72,172 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 684 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. రెండో విడత పోలింగ్ కోసం ఎన్నికల సంఘం 18,833 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసింది. 700 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం మహిళా ఉద్యోగులే విధులు నిర్వహించనున్నారు. పశ్చిమ రాయ్‌పుర్ స్థానంలో అత్యధికంగా 26మంది పోటీలో ఉండగా.. దౌండిలోహార స్థానంలో అత్యల్పంగా నలుగురు బరిలో ఉన్నారు. రెండో విడత పోలింగ్ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. అయితే నక్సల్స్ ప్రభావిత రాజిమ్ జిల్లాలోని బింద్రనవాగఢ్ స్థానంలోని 9పోలింగ్ బూత్‌ల్లో ఉదయం 7గం టల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఓటింగ్ జరగనుంది. రెండో సారి అధికారం నిలబెట్టుకోవాలని భావిస్తున్నహస్తం పార్టీ అగ్రనేతలు.. ఛత్తీస్‌గఢ్‌లో విస్తతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, సీఎం భూపేశ్ బఘేల్ ప్రచారాన్ని రెత్తించారు. కమలం పార్టీ నేతలు చేసిన అవినీతి ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టారు. తమ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంటే.. బీజేపీ సారథ్యంలోని మోదీ సర్కార్ దేశ వనరులను దోచిపెడుతోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, గిరిజనులు, దళితుల కోసం బఘేల్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివద్ధి పథకాలను హస్తం నేతలు ప్రధానంగా ప్రచారం చేశారు. 2018లో మాదిరిగానే ఈసారి కూడా రైతుల రుణాలు మాఫీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కులగణన హామీ ద్వారా ఓబీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, అసోం సీఎం హిమంతబిశ్వ శర్మ ప్రచారం నిర్వహించారు. బఘేల్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతి, మహాదేవ్ యాప్ కుంభకోణం, ఉద్యోగ నియామక కుంభకోణం, నక్సల్స్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ మత మార్పిడి, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శలు గుప్పించారు. తొలివిడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదన్న కమలనాథులు, రెండో విడతలో ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. 2018 ఎన్నికల్లో 68 స్థానాలు కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. బీజేపీ కేవలం 15 సీట్లతో సరిపెట్టుకుంది. ఇప్పుడు రెండో విడత పోలింగ్ జరుగుతున్న 70 స్థానాల్లో క్రితం సారి కాంగ్రెస్ 50చోట్ల గెలుపొందగా, బీజేపీ 13 సీట్లలో విజయం సాధించింది. జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ నాలుగు, బీఎస్పీ రెండు స్థానాల్లో గెలుపొందాయి.

భూ వాతావరణంలోకి చంద్రయాన్-3

(మొదటిపేజీ తరువాయి)

భూ వాతావరణంలోకి ప్రవేశించింది. ఉత్తర పసిఫిక్ మహాసముద్రంపై దీని ప్రభావ పాయింట్ ఉన్నట్టు అంచనా వేసిన ఇస్రో.. దీని చివరి గ్రౌండ్ ట్రాక్ మాత్రం భారత్ మీదుగా వెళ్ల లేడని తెలిపింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటల 42 నిమిషాలకు ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించినట్టు పేర్కొంది. చంద్రయాన్-3ని, 2023 జులై 14న విజయవంతంగా ప్రయోగించారు. 124 రోజుల తర్వాత రాకెట్ భాగం భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇంటర్ ఏజెన్సీ స్పేస్ డెర్బిస్ కో ఆర్డినేషన్ కమిటీ ప్రకారం ఎల్వీఎం3 ఎం4 క్రయోజనిక్ ఎగువ దశ 25 ఏళ్ల జీవితకాలానికి అనుగుణంగా ఉన్నట్టు ఇస్రో తెలిపింది. ఐక్యరాజ్యసమితి, ఐఏడీసీ మార్గదర్శకాలను అనుసరించి చంద్రయాన్-3 ప్రొపల్షన్, ల్యాండింగ్ మాడ్యూళ్లు రాకెట్ నుంచి విడిపోయిన తర్వాత దాని అవశేషాలు, ఇంధన వనరులు ప్రమాద వశాత్తు పేలుడుకు గురికాకుండా ప్రమాద తీవ్రతను తగ్గించడానికి ఎగువ దశను నిష్క్రియాత్మకం చేశారు. అంతర్జాతీయంగా ఆమోదించిన మార్గదర్శకాలకు కట్టుబడి ఈ రాకెట్ బాడీని నిష్క్రియం చేయడం.. మిషన్ పూర్తయిన తర్వాత బాహ్య అంతరిక్ష కార్యకలాపాల దీర్ఘకాలిక స్థిరత్వాన్ని కాపాడటానికి భారత్ నిబద్ధతను ఇది మరోసారి పునరుద్ఘాటిస్తుంది అని ఇస్రో స్పష్టం చేసింది.

తక్షణ కారిడార్లతో పౌర రక్షణ..

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు అల్ షిఫా ఆసుపత్రి రణస్థలిగా మారిందనే వార్తల నేపథ్యంలో మండలి హుటాహుటిన సమావేశం అయింది. తీర్మానం వెలువరించింది. వెంటనే సహాయక చర్యలు, పౌరుల భద్రతకు అవసరం అయిన కారిడార్స్ ఏర్పాటు కావల్సి ఉందని తీర్మానంలో పిలుపు నిచ్చారు. తీర్మానంపై ఓటింగ్ 12/0 ప్రాతిపదికన నెగ్గింది. అయితే అమెరికా, యుకె, రష్యా ఇందులో పాల్గొనలేదు. వెంటనే కారిడార్ల ఏర్పాటు జరగాలనే తీర్మానం తీవ్రతను భద్రతా మండలి తగ్గించింది. ముందు డిమాండ్గా పేర్కొన్న ముసాయిదా ప్రతిపాదనను తరువాత కేవలం అప్పీలుగా మార్చారు. తీర్మానంలో బందీల విడుదల గురించి కానీ, ప్రత్యేకించి కాల్పుల విరమణ పాటించాలనే అంశం గురిచి కానీ ప్రస్తావించలేదు.

చెరువులు మింగిన మల్లారెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.12వేలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. గురువారం మేడ్చల్ నియోజక వర్గం పరిధిలోని జవహర్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదలపై ప్రతాపం చూపే అధికారులు.. చెరువులను మింగిన మల్లారెడ్డిపై చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నించ

సిపిఐ సిద్ధాంతాలకు ఆకర్షితులై పలువురి చేరిక

చేర్యాల, నవంబర్ 16, (మనం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిర్వహిస్తున్న పోరాటాలకు, సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఐలో పలువురు చేరినట్లు సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. గురువారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ముచ్చాల రామకృష్ణతోపాటు పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి దేశ స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను ఉద్యమాల వైపు నడిపించి ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్‌మోహన్, వలబోజు నరసింహాచారి, బండారి సిద్ధయ్య, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, తీగుల్ల కనకయ్య ఉన్నారు.

ఊపందుకున్న ఇంటింటి ప్రచారాలు

కొండపాక, నవంబర్ 16, (మనం న్యూస్): ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ ఆయా పార్టీలు ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి, ఆయన కూతురు అక్షరెడ్డిలు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ వివిధ పార్టీల కార్యకర్తలను ఆకర్షిస్తున్నారు. లకుడారం ఉప సర్పంచ్ బాలేష్‌తోపాటు మేదినీపూర్‌లో 30 మంది టీఆర్ఎస్ కార్యకర్తలు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నర్సారెడ్డి కూతురు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అక్షరెడ్డి కుకునూరుపల్లి మండల పరిధిలోని రామచంద్రాపురంలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మాథ్‌పల్లిలో మండల పార్టీ అధ్యక్షులు విరూపాక శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం చేశారు. కొండపాక మండలంలో బందారం గ్రామంలోని కార్యకర్తలతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు లింగారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిమ్మారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కలిగే లబ్ధిని ప్రజలకు గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను నాయకులు ఓటర్లకు వివరించారు.

గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

కొండపాక, నవంబర్ 16, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె. చంద్రశేఖర్‌రావు గెలుపు కోసం కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ఎన్నుకోవాలని గ్రామాల్లో తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం గ్రామంలో ఎంపిటిఇసల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరవిందర్, బొంపాయపల్లిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచ్ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపాకలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసి ఆంజనేయులు, దుర్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటు అభ్యర్థించారు. కేసీఆర్‌కు ఓటు వేయడం వల్ల ప్రజలకు జరిగే మేలు గతంలో పొందుతున్న సంక్షేమ ఫలాలను వివరించారు. మరోమారు ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్‌ను కొనసాగించాలని, కేసీఆర్ కొనసాగితేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్



సిద్దిపేట అర్బన్, నవంబర్ 16, (మనం న్యూస్): రైతులు ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని అధిక ధరకు అమ్ముకోవచ్చని మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ రమేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రైతు సమన్వయసమితి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచే పార్టీ బీజేపి

- బిఆర్ఎస్‌కు మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు
- బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిన ఏకైక పార్టీ బీజేపి
- స్వరాష్ట్రంలోనూ నిరుద్యోగులకు నిరాశే
- బీజేపి అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు

దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 16, (మనం న్యూస్): గరీబోళ్ల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, గిరిజన బిడ్డను ఈ దేశానికి రాష్ట్రపతిగా నియమించి పేదల పక్షాన నిలిచిందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రోజున రాయపోల్ మండలం మంతూరు, చిన్నమాసాన్‌పల్లి, ఎస్.జె. ఆరెపల్లి, నార్సింగి మండలం నర్సంపల్లి, పెద్దతండా, వల్లభాపూర్, వల్లూరు, భీమ్‌రావుపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని, ఆదివాసులకు, గిరిజన బిడ్డలకు సాగు చేసుకునే తమ భూమిపై హక్కు కోసం పోరాడితారే తప్ప మరొక్క విషయంలో కాదన్నారు. జల్ జంగల్ జమీన్ ఇది ఆదివాసీల నినాదమన్నారు. పోడు భూములకు పట్టాల కోసం గతంలో అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. మంతూరు గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద సిసి రోడ్డు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేస్తే ఇంత వరకు రోడ్డు వేయలేదని, దీనికి అదనంగా కో ఆప్షన్ మెంబర్ రూ. 5 లక్షలు కలిపారని, రూ.20 లక్షలు మంజూరై ఆరు నెలలవుతున్నా సర్పంచ్, కో ఆప్షన్ మెంబర్ల మధ్య సమన్వయం కొరవడి రోడ్డు వేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలు చేయాలి తప్ప అభివృద్ధి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. బిఆర్ఎస్ పార్టీకి గరీబోళ్ల సంక్షేమమంటే పట్టదని, మద్యంపై ఉన్న శ్రద్ధ పేదల సంక్షేమంపై లేదన్నారు. ప్రభుత్వం దళితబంధు పేరుతో దళితులను మోసం చేసిందని, గ్రామాల్లోని ఏ ఒక్క దళితునికి కూడా దళితబంధు ఇవ్వలేదన్నారు. ఎస్.జె ఆరెపల్లి గ్రామాన్ని గజ్వేల్ నియోజకవర్గంలో కలపాలని ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఈ ముఖ్యమంత్రిపట్టించుకోలేదన్నారు. బిసిబంధు పేరుతో ఈ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, బిసిబంధు దరఖాస్తు కోసమే వేయి రూపాయల వరకు ఖర్చయిందని, కానీ కేవలం గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరిద్దరికి తప్ప ఎవరికీ బిసిబంధు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వస్తే బిసి అభ్యర్థే ముఖ్యమంత్రి అవుతాడని ధైర్యంగా చెప్పిన పార్టీ బీజేపి పార్టీ అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాంట్రాక్ట్ కమీషన్‌ల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. చదువుకున్న విద్యార్థులకు ఈ ప్రభుత్వం ఉద్యోగావకాశాలు కల్పించలేదని, నేడు ఎంతో మంది యువత ఉద్యోగాలు లేక రోడ్డుపై తిరుగుతున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని మాయమాటలు చెప్పిన ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజా సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం విస్మరించిందని, మరోమారు అవకాశం వస్తే రాష్ట్రం అప్పులపాలవడమే కాక అన్ని రంగాల్లో వెనుకబడుతుందన్నారు. ఈ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నవంబర్ 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈ వియంలో మూడవ నెంబర్‌పై ఉన్న కమలం గుర్తుకు ఓటేసి ప్రతి ఒక్కరు బీజేపిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం రాయపోల్ మండలం ఆరెపల్లి, మంతూరు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు.

దౌల్తాబాద్‌లో...

దుబ్బాక గడ్డపై బీజేపి గెలుపు ఖాయమని బీజేపి రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి సుధారెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం, నర్సంపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించినా బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాయమాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు గెలిచిన మూడేళ్లలోనే దుబ్బాక ప్రజల కోసం అసెంబ్లీల్లో కొట్లాడి పనులు చేయించారని పేర్కొన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల తరహాల్లో దుబ్బాకకు నిధులు రావాలంటే ప్రజలు మరోసారి తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీశైలం, మధు, కరుణాకర్, భాను, వేణు, స్వామి, నరేష్, అనిల్, హరీష్, మహేందర్, మహేష్, రజనీకాంత్, శ్రీకాంత్, నాగరాజు, వినోద్, ప్రవీణ్, అరవింద్, కర్ణాకర్, భాను, మలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏ పదవి లేకున్నా సేవ చేస్తా

- నిఖార్సైన రాజకీయం నాది
- నమ్మి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- ఇందిరమ్మ ఇల్లులేని గ్రామాన్ని చూపండి
- కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

నిజాంపేట్, నవంబర్ 16, మనం న్యూస్ః గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి కొత్త పంచాంగంతో మాయమాటలు చెప్తున్నారని, ప్రజలు నమ్మి మోసపోవద్దని మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండల పరిధిలోని రాంపూర్, నందగోకుల్, నస్కల్, నగరం, చల్మెడ గ్రామాల్లో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా రాంపూర్ గ్రామ సర్పంచ్ దంపతులు రజిత లక్ష్మణ్ గౌడ్, బిఆర్ఎస్ కార్యకర్తలు 40 మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అలాగే నస్కల్ గ్రామంలో 28 మంది మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదని, ఇప్పుడేం చేస్తారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మీయ సభలో తనను దిష్టిబొమ్మతో పోల్చారని, అలాగే మెదక్ ప్రజలకు దుష్ట శక్తులన ఉండి దిష్టిబొమ్మనై కాపాడుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. నన్ను మీ బిడ్డలా ఆదరించి ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుపై ఓటేయాలని కోరారు. ఆపదలో కేక వేస్తే మీ ముందు వాలుతానన్నారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ లేని గ్రామాన్ని నేను చూపుతా, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాన్ని వారు చూపాలని, ప్రచారాన్ని కూడా డబుల్ బెడ్‌రూమ్ గ్రామాల్లోనే జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్, మారుతి, అందె స్వామి, భూపతి రెడ్డి, వెంకటేష్ గౌడ్, కుమార్, నరేందర్, జ్వాల శ్రీకాంత్, లక్ష్మాగౌడ్, మహేష్, పంజా బాబు, సులేమాన్, గుమ్ముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో గులాబీ జోరు

- గడప గడపకు ప్రచారం
- లక్షన్నర మెజార్టీయే లక్ష్యం

సిద్దిపేట, నవంబర్ 16, (మనం న్యూస్ ప్రతినిధి): ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ దూసుకుపోతోంది. బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో ఏడవసారి బరిలో ఉన్న అభ్యర్థి హరీష్‌రావుకు రికార్డు మెజార్టీని సాధించడమే లక్ష్యంగా ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లోని మెజార్టీని దాటి లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా సాగుతున్న ప్రచారానికి మంచి మద్దతు లభిస్తోంది. సిద్దిపేట పట్టణంలోని 13, 14, 23, 24 వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో మన్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి,సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ తొమ్మిదేళ్లలో సిద్దిపేటలో చేసిన అభివృద్ధిని పుస్తక రూపంలో ముద్రించగా వాటిని ఇంటింటికి పంచుతూ ఒక్క ఓటు పక్కకు పోకుండా గంపగుత్తగా హరీష్‌రావుకే వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, యువజన సంఘాలు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని హరీష్‌రావును గెలిపించాలంటూ కోరుతున్నారు.

నేడు జగదేవ్‌పూర్‌కు హరీష్‌రావు

- రోడ్‌షోను విజయవంతం చేయాలి
- సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్

జగదేవ్‌పూర్, నవంబర్ 16, (మనం న్యూస్): నేడు జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీష్‌రావు రానున్నారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నేడు మండల కేంద్రంలో గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించనున్న మంత్రి హరీష్‌రావు రోడ్‌షోకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు సైతం హాజరవుతారని తెలిపారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచడం కోసం రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని కోరారు.

అభివృద్ధి చేసే నాయకుడు కేసీఆర్‌నే గెలిపించండి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు

గజ్వేల్, నవంబర్ 16, (మనం న్యూస్): గజ్వేల్ నియోజక వర్గాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేసిన సీఎం కేసీ ఆర్‌నే మరోసారి గజ్వేల్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజా ర్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. గురువారం మండలంలోని బెజుగామలో బి ఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెండె మధు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను మూడవసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమం ఓ ఎంపిపి దాసరి అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్య క్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి బెల్లె కృష్ణ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, నేతలు దయాకర్‌రెడ్డి, వెంకట్‌నర్సింహారెడ్డి, చిన్న మల్లయ్య, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, బొల్లారం ఎల్లయ్య, రఘుపతిరెడ్డి, తాటికొండ మధు సూదన్‌రెడ్డి, సర్పంచ్ అండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెల పంపిణీ

కొండపాక, నవంబర్ 16, (మనం న్యూస్): పేదింటి వధువు వివాహ నిమిత్తం బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య పుస్తెమట్టెలు అందించారు. మండల పరిధిలోని లకుడారం పరిధిలోని కోలోనివంపు గ్రామానికి చెందిన తోడేటి సంధ్య వివాహానికి పుస్తెమట్టెలు అందించారు. సంధ్య తల్లిదండ్రులు గతంలో మరణించగా కుటుంబానికి అండగా నిలిచేందుకు వివాహ నిమిత్తం పుస్తెమట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, మైపాల్, భూపాల్, అక్బర్, భూమయ్య పాల్గొన్నారు.

మహిళలపై అనుచితంగా మాట్లాడే కడియంపై ఫైర్ అయిన ఇందిర

- ప్రజల ఆశీర్వాదంతో గెలిచి తీరుతా
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

రఘునాథపల్లి, నవంబర్ 16, (మనం న్యూస్) : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు అన్ని విధాలుగా దోపిడి అన్యాయానికి గురవుతున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జఫర్ గూడెం, చర్లతండా, కుసుంబాయి తండా, రామన్నగూడెం, నారాయణపురం, ఇబ్రహీంపురం గ్రామాల్లో విస్తతంగా పర్యటించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. హస్తం చేతిలో ఓడిపోతానే భయానికి గురైన కడియం శ్రీహరి అబద్ధత భావంతో మహిళనైన నన్ను నడుముల గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. రైతుల గురించి అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట రైతులను అధికార పార్టీ నేతలు నిండా ముంచారు, తరుగు పేరుతో నష్టపోయిన రైతులు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్తారని అన్నారు. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాయమాటలు చెప్పి డబ్బు సంచులతో మరోసారి మోసం చేయాలని చూపిస్తున్న అవినీతి బిఆర్ఎస్ ఎమ్మెల్యేను ఈసారి ఎలాగైనా ఓడించాలన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు విస్మరించి తన ప్రయోజనాలను మాత్రమే నెరవేర్చుకున్న ఎమ్మెల్యే ప్రజలకు చేసిన అన్యాయాన్ని గ్రామాల్లో వివరిస్తూ ప్రచారం సాగింది దారి పొడవునా ఆమెకు మహిళలు కుంకుమ బొట్టు, మంగళ హారతులు ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారంలో పాల్గొన్నవారిలో మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి జిల్లా నాయకులు మంద రమేష్, ఎడ్ల భాస్కర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, కవాటి భాస్కర్ యాదవ్, ఎంపీటీసీలు పేర్నే ఉషా రవి, అల్లిబిల్లి కష్ణ, గ్రామ అధ్యక్షులు కవాటి రవి, మండల నాయకులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభం

- స్వాగతం పలికిన రామచంద్రపురం ప్రజలు

పాలకుర్తి/దేవరుప్పుల, నవంబరు 16, (మనం న్యూస్) : దేవరపుల మండలంలో ఎన్నికల ప్రచారం మంత్రి దయాకర్ రావు గురువారం ప్రారంభించారు. రామచంద్రపురం గ్రామ ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, పూలతో, హారతులతో ఘనస్వాగతం పలికినారు. ప్రజలతో కలిసి నాట్యం చేసి, గ్రామ దేవతలను దర్శించుకున్నరు. జానపద గాయని కనకవ్వ, రెలారే ఫేం గంగ ల పాటలు, వాటికి అనుగుణంగా నత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. గ్రామ ప్రజలతో గ్రామ సర్పంచ్ నాగంపల్లి బక్కమ్మ మాట్లాడుతూ ఈ గ్రామం దయన్న నాయకత్వంలో అన్ని విధాలా అభివధి చెందిందని, మళ్ళీ అదే విధంగా ఓటు వేసి గెలిపించి విజయోత్సవ సభ కూడా ఇక్కన్నుంచే చేయాలన్నారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నాకు ఘన స్వాగతం చెప్పిన అక్క చెల్లెమ్మలు, యువకులు, వద్దులకు ధన్యవాదాలని, ఓటు వేసే ముందు మన భవిష్యత్ గురించి ఆలోచించాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి 10 ఏళ్ల లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధి బేరీజు వేసుకోవాలన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డికి మన కష్టకాలం ఎలా తెలుసు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామానికి నాణ్యమైన రోడ్లు, కరెంట్, పచ్చని పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. వద్దుల పెన్షన్ 5 వేలకు, రైతు బంధు 16 వేలకు పెంచుతామని, కూలీ పనులకు వెళ్లేవారికి నెలకు 3 వేల బతి, 5 లక్షల భీమా కూడా చేస్తామని, ఇల్లు లేని వారి అందరికీ డబుల్ బెడ్రూం ఇళ్ళు, సొంతంగా ఇల్లు కట్టుకున్న వారికి 5 లక్ష రూపాయలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి 'నిర్మల' గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

పాలకుర్తి, నవంబర్ 16, (మనం న్యూస్) : జనగామ జిల్లా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణ మూర్తి గౌడ్, నిర్మల గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం, నిర్మల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ గద్దెను స్థాపించి పార్టీ కోసం అనుక్షణం కష్టపడిన వ్యక్తులు, ఇప్పుడు కొత్త నాయకులు వచ్చి అరాచక, అవినీతి, రాజకీయం చూడలేక ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్ల నరేందర్, లేగ అమర్నాథ్ రెడ్డి, వడ్లకొండ ఉప్పలయ్య, సోప్పరి పరుశరాములు, ధారబోయిన బాలరాజు, మేడ ఉప్పలయ్య, మలిపెద్ది రాంరెడ్డి, బత్తిని యాదగిరి, కాసర్ల నర్సిరెడ్డి, నాగటి శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వడ్లకొండ ప్రశాంత్, కొత్త రాంరెడ్డి, కాడబోయిన వెంకన్న, కాడబోయిన రాజు, మేడ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ తెలంగాణ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సింగపురం ఇందిర

రఘునాథపల్లి, నవంబర్ 16, (మనం న్యూస్): రఘునాథపల్లి మండల పరిధిలోని జాఫర్ గూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి మహేందర్ గ్రామ శాఖ కార్యదర్శి సిరికొండ ఎల్లాచారి గ్రామ శాఖ సభ్యులు సిద్ధగోని వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.

బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మెన్ కాంగ్రెస్‌లో చేరిక

- ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

పాలకుర్తి, నవంబర్ 16, (మనం న్యూస్): బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాఘవరావు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పరకాలలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

- ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

వరంగల్ సంగెం, నవంబర్ 16, (మనం న్యూస్): పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రావు, పోశాల సదానందం ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీటిలో మునిగే నావ అని ఆ పార్టీని ఎవరుకూడ విశ్వసించే పరిస్థితిలో లేరని అన్నారు. నాలుగు రోజుల్లో పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. పారీపై, నాపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని, సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యుగేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ నాగరాజుకి సంపూర్ణ మద్దతు తెలిపిన యాదవులు

- కార్యకర్తలను సమాకుర్చడంలో తమవంతు కషిలో నిమగ్నమైన నాయకురాలు తొర్రి పద్మ
- శ్రమకి తగ్గ ఫలితంగా అధిష్టాన ప్రశంసలతో పద్మకి దక్కిన గౌరవం

వర్ధన్నపేట, నవంబర్ 16, (మనం న్యూస్): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం తరపున కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజ్ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం పెద్దమనుషులు గాలి జంగలిపెల్లి ఐలయ్య, తొర్రి కుమారస్వామి, జంగిలి రాములు, బైకని రాములు, గాలి బాలయ్య, తొర్రి కుమారస్వామి, జక్కుల కట్టమలు, జక్కుల కుమారస్వామి, తొర్రి కొమురయ్య, తొర్రి రమేష్, తొర్రి రాజు, పెద్ద కాసు, చిన్న చంద్రమౌళి, శీలం మహేందర్, శీలం చెన్నకేశవులు, జంగిల్ వీరయ్య, జక్కుల కొమ్మాలు, మేకల మల్లయ్య, వక్కల రాజు, తొర్రి సంపత్ గాలి స్వామి మంద రాజు, ముద్రబోయిన హరీష్, ముద్రవేయున సురేష్, పెండ్లి సాంబయ్య, గాలి చిన్నస్వామి, శీలం శంకర్, లింగం, శీలం మల్లయ్య, మద్దూరి బాలచందర్, కత్తుల బిక్షపతి, జంగిలి కేదారి, బైక్ అనిఐలయ్య, మద్దూరి రాజలింగం, జంగిల్ కరుణాకర్, బోళ్ళ వీరస్వామి, పెద్ద జక్కుల మల్లేశం, గాలి రంజిత్, గాలి రమేష్, మంద కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు

- బిఆర్ఎస్, బిజేపి పార్టీలపై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు
- ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు
- బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. నాయిని

హనుమకొండ, నవంబర్ 16, (మనం న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజ కవర్గం 10, 53,47 డివిజన్ లకుకు చెందిన పలువురు నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని విశాల్ భవన్‌లో గురువారం 10 వ డివిజన్ నుండి కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు ఎస్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, 47 వ వ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురవెల్లి రమేశ్, 53 వ డివిజన్ నుండి పలువురు డివిజన్ అధ్యక్షులు బాబాయ్, ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో, అదే డివిజన్ కు చెందిన పలువురు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ ఆధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని విశాల్ భవన్‌లో 47 వ డివిజన్‌కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురవెల్లి రమేశ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 53 వ డివిజన్ నుండి చేరిన వారిలో జన్నారపు లక్ష్మి, జన్నారపు శ్రీనివాస్, బైరి సమ్మయ్య, బైరి కొమురమ్మ, బైరి రాజ్ కుమార్, బైరి సుమలత, కన్నం శంకరయ్య, కన్నం రాజు, కన్నం శ్రీకాంత్, కన్నం రాధిక, కోదురుపాక సమ్మయ్య, కోదురుపాక రాణి, జవాజీ లత, పారనంది గట్టుమల్లు, ప్రమీల, అమర్, కేతిరి రాజమ్మ, సమ్మెట అరుణ దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్, బాబా భాయి, మొహమ్మాద్ అంకుష్, క్రాంతి భరత్, ఇప్ప శ్రీకాంత్, మంద రాకేశ్, హలీముద్దిన్, హుస్సేన్, షేక్ అజ్గర్, ఎంవి రాజు, ఎర్ర మహేందర్, గరిగే శివ ఉన్నారు.

పరకాల అభివృద్ధి చేసిన నాయకుడు ధర్మన్న

- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్
- అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందింది - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 16, (మనం న్యూస్) : పరకాల మండలంలోని నాగారం గ్రామంలోఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పాలొన్నారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ పని చేసిన నాయకుడు, పరకాల అభివద్ధి చేసిన నాయకుడు గతంలో ఎవరు లేరని, అభివృద్ధి చేసిన నాయకుడు ఒక్క ధర్మారెడ్డిని, ధర్మారెడ్డి అన్ని కులాల వారిని సమన్యాయం చేస్తూ నియోజకవర్గంను ముందుకు తీసుకువెళ్తున్నారని, గుండా ఇజంలేని రాష్ట్రంగా ఉండాలంటే, ప్రశాంత వాతావరణం ఉండలాంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండాలని అన్నారని, కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లా మొత్తంలోనే ఎక్కువ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గం ను అభివృద్ధి చేసారని అన్నారు. పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతులోకం మంచిగా ఉండాలని వ్యవసాయ స్థిరీకరణ కేసీఆర్ చేసారని, రైతుకు భూమి, నీ ళ్లు, ఉండాలనుకొని, స్వపరిపాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించారని అన్నారు. రైతుకు అండగా పెట్టుబడి సాయం చేస్తున్నామని, ప్రపంచంలో ఎవ్వరు ఇవ్వని విధంగా రైతు బంధు ఇస్తున్నామని దానిని త్వరలోనే రూ.16 వేలకు పెంచుతున్నామని అన్నారు. రైతు బీమా కింద రైతులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామని, రైతు బంధు బద్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులే బాహాటంగానే చెప్పుతున్నారని, అలాంటి వారి నమ్మి తెలంగాణ రాష్ట్రంను వారి చేతిలో పెట్టితే తెలంగాణ రాష్ట్ర అన్నదాతలు మళ్ళీ ఆగమాగం అవుతారని అన్నారు కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మకూడదని అన్నారు. విద్య, వైద్యం సహా అనేక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని, పరకాల నియోజకవర్గంలోనే 2 బిసి గురుకులాలు, ఒక మైనార్టీ, ఒక సోషల్ వేల్ఫేర్ వచ్చాయని, మొత్తం రాష్ట్రంలోనే 1022 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. విభజించేందుకు కుట్రలు చేస్తుందని, దేశంలో బీజేపీ ప్రభుత్వం 150 మెడికల్ కాలేజీలు పెట్టిందని, కానీ 100 లేఖలు రాసిన తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకు ఏటా రూ.5 వేల కోట్ల చొప్పున రూ.25 వేల కోట్ల నిధులకు కోత పెట్టిందని ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఓటేందుకెయ్యాలని నిలదీయాలని అన్నారు. అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కారకులా.. అవినీతి పాలకులా

- బిఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

పర్వతగిరి, నవంబర్ 16, మనం న్యూస్ : 60 ఏళ్ల అవినీతి పాలనను గుర్తు చేస్తున్న కాంగ్రెస్ కావాలా.. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తున్న అభివద్ధి కారకులు కావాలా నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ ప్రజల గోసలు తీర్చి అభివద్ధి బాసల నెరవేర్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించాలని వర్ధన్నపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ కోరారు. పర్వతగిరి మండలం ఎబి తండా, చింత నెక్కొండ, బట్టు తండా, తూర్పు తండా, గుగులోత్ తండా, ఏనుగల్, మాల్యా తండా, ముడేత్తుల తండా, శ్రీనగర్, కొంకపాక, గోపనపల్లి, అనంతారం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామగ్రామాన మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, జై బిఆర్ఎస్ నినాదాలతో ఎన్నికల ప్రచారం రెత్తింది. గ్రామాలన్నీ గులాబీమయంగా మారాయి. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ జోష్‌గా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి రమేష్ పలు గ్రామాల కూడళ్ల లో మాట్లాడారు. గత ఆరు దశాబ్దాలుగా వెనుక బడిన అభివద్ధిని కేవలం ఒక్క దశాబ్ది కాలంలోనే పూర్తి చేసుకున్నామని బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం

ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

నర్మెట్ట,నవంబర్ 16, (మనం న్యూస్):రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాగాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, నోడల్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మండల కేంద్ర గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండాస్వేచ్ఛ యుత వాతావరణంలో నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాన్ కార్డు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పట్టేదారు పాసుబుక్ విద్యుత్ బిల్లు రేషన్ కార్డ్ బ్యాంకు పాస్ బుక్ ఎంప్లాయ్మెంట్ గుర్తింపు కార్డు తదితరములైన ఏవేని 12 ఇంటిలో ఒకటి చూయించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ యువకులు తమ పేరును ఓటర్ లిస్ట్ లో నమోదు చేయించుకోవాలని ప్రస్తుతం ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు తమ పేర్లను జాబితాలో సరిచూసుకోవాలని 80 ఏళ్లు దాటిన వయోవద్ధులకు పోలింగ్ బూత్ కు రాలేని దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి ఏసిడిపిఓ విక్టోరియా ఇంచార్జి సూపర్వైజర్ వసంత, పంచాయతీ కార్యదర్శి రెడ్డి, శ్యామల, శ్వేత, అంగన్వాడీలు స్వరూప, రజిత, విజయలక్ష్మి, శోభారాణి, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 16, (మనం న్యూస్): బచ్చన్నపేట మండలం లోని పోచన్నపేట, చిన్నరామన్ చర్ల, గ్రామాల్లో గురువారం జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతుగా మహిళా జాగతి కమిటీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గత 9 ఏళ్లలో కెసిఆర్ చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలపై, ఇంటింటా పొందిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు మహిళా కమిటీ తో కలిసి ప్రచారం చేశారు. మరోసారి బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. పోచన్నపేట ఇంటింటా ప్రచార కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దికుంట రాధారెడ్డి, జాగతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నిట్టి కావ్యశ్రీ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, మాజీ సర్పంచ్ కంసానీ మమతా మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు చింతపండు బాలకష్ణ, బూడిగే నవీన్, నర్సిములు, జుల క్రిష్ణ, గద్ద శ్రీనివాస్, దొమ్మట వెంకటేష్, నర్సింగ రాజు, మామిడి లక్ష్మి, గందల స్వరూప, క్రాంతి, వానరసి మార్క్, బాలయ్య, సతీష్, కాంసాని జగన్ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేవూరి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ 56వ బూత్‌లో ఇంటింటి ప్రచారం

పరకాల, నవంబర్ 16, (మనం న్యూస్): పరకాల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపుకై పరకాల పట్టణంలోని రెండో వార్డు 56 బూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ నెరవేర్చినందున పేద ప్రజల కోసం పాటుపడే రీతిలో న్యాయం జరగాలని అన్నారు ఆరు గ్యారెంటీ లను, వారి కోసం కాంగ్రెస్ పార్టీ కషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ లబ్ధి పొందేలా చేస్తుంది. అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి కాంగ్రెస్ నాయకులు మడికొండ చంగల్, బొచ్చు కట్టయ్య, బొచ్చు మోహన్, మడికొండ లలిత, చేగువీర యూత్ అధ్యక్షులు బోచ్చు అనిల్ యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులలో తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.

ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న పట్నం బ్రదర్స్

- సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి
- తన ఐదేళ్ల పాలనలో కోడంగల్‌లో చేసిన అభివృద్ధి
- మంగళ హారతులతో స్వాగతిస్తున్న మహిళలు
- ప్రతిపౌరుడిని పలకరిస్తూ ప్రచారంలో ముందంజ
- పల్లె పల్లెలో పట్నం బ్రదర్స్-గెలుపే లక్ష్యంగా కార్యాచరణ

కోడంగల్, నవంబర్ 16, (మనం న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోడంగల్ అసెంబ్లీ బరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పట్నంనరేందర్ రెడ్డి మరియు ఆయన సోదరుడు గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నంమహెందర్ రెడ్డి లు విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. కోడంగల్‌లో రెండోసారి విజయకేతనం ఎగరవేయాలనే ధృడ సంకల్పంతో పట్నంబ్రదర్స్ తమదైన శైలిలో ప్రతిరోజూ పల్లె ప్రజలను పలకరిస్తున్నారు. ఊరూరా ప్రచారం కొనసాగిస్తూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతి, కోడంగల్‌లో ఐదేళ్ల కాలంలో తమ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ, ప్రతిఒక్కరినీ తట్టి పలుకరిస్తూ, ప్రజలను ఆకర్శిస్తున్నారు. పల్లెపల్లెన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పల్లె పల్లెలో మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతిస్తున్నారు. యువకులు జై నరేందర న్న– జై బిఆర్ఎస్ అంటూ నినదిస్తున్నారు. గ్రామాల్లో తిరుగుతూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ఎవరికి ఎలాంటి లబ్ధి జరగాలన్నా, నేనున్నాను, మళ్ళీ నన్ను గెలిపించండి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానంటున్నారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దను, అందరికీ అండగా ఉంటానని, భరోసానిస్తూ,, ప్రజల్లోకి వెళ్తున్నారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని, రాష్ట్రంలో గెలిచేది బిఆర్ఎస్ అని, ప్రజలంతా బిఆర్ఎస్ వైపు ఉన్నారనీ, కేసిఆర్ నాయకత్వాన్నీ ప్రజలు కోరుకుంటున్నారనీ, కోడంగల్ ప్రజలు మరొక్కసారి కారు గుర్తు పై ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. గతంలో కోడంగల్‌ను పాలించిన ఏఒక్క నాయకుడు కూడా ప్రజలను పట్టించుకోలేరనీ, ఐదేళ్ళకోసారి గ్రామాల్లో తిరిగి ఓట్లు వేయించుకొని నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని గుర్తు చేస్తూ, తాను ఐదేళ్ల కాలంలో, కరోణ విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజల్లో ఉన్నాననీ, ఇక ముందు కూడా ప్రజల్లోనే ఉంటానని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా తనను గెలిపించాలంటూ ప్రజల చెంతకు చేరుతున్నారు.

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ సార్

బషీరాబాద్, నవంబర్ 16, (మనం న్యూస్): బషీరాబాద్ మండలం కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేఖర్ సార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం గురువారం రోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఒక్కరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు చక్కగా బోధించడం జరిగింద ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ సార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భరత పౌరులు అని అన్నారు, పండి జోహార్ లాల్ నెహ్రూజీ గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది విద్యార్థులు వారి తెలివితేటలతో క్లాస్ రూములలో చక్కగా బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులురాజు కులకర్ణ, టీచర్స్ బృందం పాల్గొన్నారు.

ప్రచారం మొదలుపెట్టిన స్వతంత్ర అభ్యర్థి : కూర వెంకటయ్య ముదిరాజ్

కొడంగల్, నవంబర్ 16, (మనం న్యూస్): కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కూర వెంకటయ్య ముదిరాజ్ గురువారం రోజు బొంరాస్ పేట్ మండలంలోని మదన్ పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టారు.ఈసందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.స్థానికంగా ఉన్న తనను ఆదరించాలని ప్రజలను కోరారు..పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి రేవంత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పని చేయలేదని ఆయన విమర్శించారు. గత ఐదు సంవత్సరాల నుంచి నరేందర్ రెడ్డి అధికార ప్రభుత్వంలో ఉండి కూడా ప్రజల మధ్యలో ఉండి హాయ్ భాయ్ తప్ప ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఎద్దేవా చేశారు. తదనంతరం మండలంలోని మదనపల్లి, మదనపల్లి తాండ, బురాన్పూర్ తదితర తండాలలో ప్రచారం నిర్వహించారు.బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు,తండావాసులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్, నవంబర్ 16, (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి చెందిన వడ్డే హనుమంతు మరియు సంకూర్ లక్ష్మి మరణించిన వార్త ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పాండు సొకరి సోమశేఖర్ రెడ్డి దస్తయ్య గౌడ్ తెలపడం జరిగింది వెంటనే వారి కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజిలప్ప గోపాల్ భీమప్ప ప్రభాకర్ అంజిలప్ప నర్సింలు రాజు వెంకటప్ప రవి మధు తుకారం రాములు జయప్రసాద్ పోషప్ప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో కవి గాయకుల పాత్ర అమోఘం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

కాజీపేట, నవంబర్ 16, (మనం న్యూస్): సామాజిక సమస్యలపై రచనలు చేసి పాటల ద్వారా చైతన్యం నింపుతూ సమాజ అభివృద్ధికి దోహదపడే కవి, గాయకుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నవంబర్ ముప్పైన రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై పాట ద్వారా అవగాహన కల్పించుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సారం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ) రాసిన ''ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం'' పాటను స్థానిక కాజీపేట పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రావెళ్ళ రామారావు స్వరకల్పన గానం చేయగా గురువారం కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత పాట సిడి ని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారం కోసం మరెన్నో రచనల ద్వారా మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాసిన పాటను ప్రజల్లోకి చేరేలా ఓటు శాతాన్ని పెంచుటకు పలు సామాజిక మాధ్యమాల ద్వారా అందించి ప్రజా చైతన్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గీత రచయిత సారం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ), గాయకుడు రావెళ్ళ రామారావు, సంగీత దర్శకుడు ఎస్ వరుణ్ నజరాయ్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి హరి ప్రసాద్, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు లక్ష్మణ్ కుమార్, ఐ అండ్ పిఆర్ డీఈ భూపాల్, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి సంతోష్ కుమార్, డి నగేష్, సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, ఆగస్టు 16, (మనం ప్రతినిధి): బిఎల్ఓల ద్వారా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వెచ్చిస్తున్న ఖర్చులు తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని 4 నియోజకవర్గాల ఓటర్ జాబితాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. 9,60, 376 మంది కి సంబంధించిన ఓటర్ స్లిప్పులను సిద్ధం చేసి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పుల్లో ఓటర్ వివరాలతో పాటు పోలింగ్ కేంద్రం లోకేషన్, ఓటు వేసే విధానంపై సమాచారం పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు ఓటర్ గైడ్, సి–విజిల్ కరపత్రాన్ని కూడా ప్రతి ఇంటికి అందజేస్తున్నామన్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేదా కోడు ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లయితే ఫోటో తీసి సి–విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లే క్రమంలో ఓటర్ స్లిప్‌తో పాటు ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని వెళ్లే విధంగా సూచించాలని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాలెట్ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పత్రికల్లో మూడుసార్లు తమపై నమోదైన కేసుల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఉచితంగా ఓటర్ జాబితాను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు జాబితా ప్రింటింగ్ ఖర్చులను అందించి రిటర్నింగ్ అధికారుల వద్ద ఓటర్ జాబితాలను పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. పిడబ్ల్యుడి, 80 సంవత్సరాల పైబడిన వృద్ధుల నుండి 150 మంది ఓటర్లు ఇంటినుండే ఓటర్ హక్కును వినియోగించుకొనేందుకు వీలుగా నమోదు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా 150 మంది వివిధ శాఖల పని చేసే ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం నమోదు చేసుకోవడం జరిగిందని దీనికి సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్, పరిగి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, వివిధ విభాగాల నోడల్ అధికారులు కృష్ణన్, మల్లేశం, సుధారాణి, దీపా రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ నవీన్ చంద్ర, జడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారం

హసన్‌పర్తి, నవంబర్ 16, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారం హసన్ పర్తి మండలంలోన్ని వివిధ గ్రామాలలో జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లోని ప్రజలు మహిళలు బ్రహ్మ రథం పట్టగా జోరుగా జోష్ గా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగలపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమంలో కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపల్లి, సిద్దాపురం, బైరాన్‌పల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని సెంటర్లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు కేఆర్ నాగరాజు పూలమాలలు వేశారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల గురించి ఆయా గ్రామాలలోని ప్రజలకు మహిళలకు, యువతకు వివరించారు. ఆయా గ్రామాల ఆ ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ గుండా ప్రభాకర్, మంద రాజు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, పీసీసీ ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, తోకల లక్ష్మారెడ్డి, వెంకటరామిరెడ్డి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జోరులో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ కారు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, నవంబరు 16, (మనం న్యూస్) : మండలంలోని తీగారం, శాతాపురం, విష్ణూరు, చెన్నూరు, రాఘవాపురం, ముత్తారం, ఈరవెన్ను, గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తీగారం, శాతాపురం సర్పంచులు పోగు రాజేశ్వరి శ్రీనివాస్, పసలాది సుశీల వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, చెన్నూరు ఉపసర్పంచ్ ఆకారపు ఉపేందర్, వల్మిడి మాజీ సర్పంచ్ బీసు లలిత యాదగిరి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికీ కండువలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ లో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివద్ధి చేయకుండ ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. పాలకుర్తిలో కనీసం జూనియర్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. మహిళలకు 2,500, నెలకు 500 రూపాయలకే గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం నిరుద్యోగులకు చదువుకునేందుకు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. తనను ఎన్నికల్లో పోటీ చేయకుండా అనేక అడ్డంకులు సష్టించాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో యశస్విరెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, జలగం కుమార్, బొమ్మగాని కుమార్, భాస్కర్ బీరు సోమేశ్వర్, మహేందర్ రెడ్డి, నల్ల మాస రమేష్, ఐలేష్ యాదవ్, కార్పొరేటర్ శ్రీనివాస్, నరకం ఎల్లయ్య, శ్రీకాంత్, ప్రభాకర్, సాలేంద్ర, వెంకన్న, బీసీ యాదగిరి, రవీందర్రావు, మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, చిలువేరు కష్ణమూర్తి, సత్తిరెడ్డి, భాస్కర్, మణెమ్మ, నీరెడ్డి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

పాలకుర్తి, నవంబర్ 16, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తండాల సోమన్న రజిత కూతురు పావని రమ్య పవన్ వివాహానికి, ఎల్పీ తండా సర్పంచ్ తారపూల్ సింగ్ కూతురు మౌనిక వంశీధర్ నాయక్ వివాహాలకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి శ్రీమతి ఉషా దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బీఆర్ఎస్ పార్టీకి షాక్..!

- హస్తం గూటికి సంగెంకలాన్ సర్పంచ్
- కాంగ్రెస్లో చేరిన మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ
- ఆహ్వానించిన డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి

వికారాబాద్, ఆగస్టు 16, (మనం ప్రతినిధి): తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ఇతర నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తాండూరు మండలంలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాలు జరిగాయి. సంగెంకలాన్ గ్రామంలో జరిగిన ప్రచారంలో తాండూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మల్కాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీలో నుంచి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ప్రచారానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి హస్తం గూటికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హామీలు ఇచ్చి నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఆదరణతో బీఆర్ఎస్ పార్టీకి భయం పుట్టిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్. లక్ష్మారెడ్డి, ఉమ్మడి జిల్లా: డైరెక్టర్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, ఎల్మకన్ని సహకార సంఘం మాజీ చైర్మన్ నారాయణ గౌడ్, మండల పార్టీ. అధ్యక్షులు జె. నాగప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్, సీనియర్ నేతలు జనార్ధన్ రెడ్డి, గుర్రంపల్లి రాందాస్, ఎంపీటీసీ రాజ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నమ్ముకుంటే మన బతుకులు శూన్యం

- బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం
- ఇంటింటి ప్రచారంలో గులాబి సైన్యం
- ప్రతి వార్డులో ముమ్మర ప్రచారం
- తాండూరు మునిసిపాలిటీలో వేడెక్కిన రాజకీయం

వికారాబాద్, ఆగస్టు 16, (మనం ప్రతినిధి): కాంగ్రెస్ నమ్ముకుంటే మన బ్రతుకులు శూన్యం కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బొబ్బిలి శోభారాణి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల బతుకులు శూన్యం అవుతాయని అన్నారు. బీఆర్ఎస్ తోనే పేదల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని వార్డునెంబర్ 15లో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ పరిధిలోని వార్డునెంబర్ 23లో బీఆర్ఎస్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ ఇంటింటి ప్రచారం చేశారు. తాండూరును అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటింటి ప్రచారంతో బీఆర్ఎస్ నేతలు హోరెత్తించారు. గులాబి సైన్యం మొత్తం వార్డులలో ఇంటింటి ప్రచారం ప్రారంభించడంతో తాండూరులో ఎన్నికలు మరింత వేడెక్కాయి.

అభ్యర్థుల్లో... అలజడి..?

- కోవర్టులు..... కొంపముంచేనా.....!
- ఎవరిని నమ్మాలో తెలియక త్రిశంక స్వర్గంలో నేతలు
- తలలు పట్టుకుంటున్న ప్రధాన పక్షాల అభ్యర్థులు
- చిత్తశుద్ధితో పని చేయకుంటే విజయంపై తీవ్ర ప్రభావం
- వివిధ పార్టీ అభ్యర్థులతో.... మంతనాలు.... బుజ్జగింపులు
- అన్ని పార్టీల్లో సైతం ఇదేతంతు

సూర్యాపేట, నవంబర్ 16, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలలో అలజడి మొదలైంది. బుధవారం అభ్యర్థుల ఉపసంహరణ పూర్తికావడంతో బరిలో నిలిచే అభ్యర్థులు ఆయా పార్టీలతో జోరుగా మంతనాలు జరుపుతున్నారు. ఎవరికి వారే తమ పార్టీ విజయం కోసం తనదైన శైలీలో పావులు కదుపుతు వస్తున్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రధాన పక్షాల పార్టీలలో కోవర్టుల బెడద మొదలైంది. ఎలాగైనా సరే ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులే కాకుండా కొన్ని వార్డులలో ప్రజాప్రతినిధులను మచ్చిగా చేసుకునే పనిలో పడ్డారు. ఇటీవల ఒక పార్టీ నుండి మరోపార్టీకి జంపు అయిన నేతలు పెద్దమొత్తంలో డబ్బును తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల్లో కోవర్టులుగా తయారై మధ్యవర్తిత్వాలు చేస్తు పార్టీలకు అతీతంగా కోవర్టులుగా మరుతున్నారు. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక త్రిశంక స్వర్గంలో ఆయా పార్టీల నేతలు అయోమయానికిగురవుతున్నారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో అధికార బిఆర్ఎస్ పార్టీలో అలకబూనిన నేతలకు గాలం వేసే పనిలో ప్రత్యర్థులు తమ కోవర్టులను రంగంలోకి దింపారు. మరోపక్క ప్రధాన పార్టీల దిగువ శ్రేణి నాయకులను అధికార పార్టీలోకి లాగేందుకు గులాబి నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. ఏ ఒక్క అవకాశం దొరికిన అభ్యర్థిని తమ పార్టీలో చేర్చుకునేందుకు సై అంటున్నారు. ఇప్పటికే రాత్రివేళలో పార్టీలకు అతీతంగా మందు విందు దావతులు జోరుగా కొనసాగుతున్నాయి. అయితే దావతులు ఇచ్చిన అభ్యర్థుల పట్ల దావతులు తీసుకున్నవారు ఎంతవరకు చిత్తశుద్ధితో సహకరిస్తారో వేచి చూడాల్సిందే. దిగువ శ్రేణి నాయకులను నమ్ముకుని వారికి తులమోఫలమో అప్పజెప్పుతున్న అభ్యర్థులకు అప్పజెప్పుతు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చుచేస్తున్న అభ్యర్థులకు విజయం సాధిస్తామో, లేదా అనుభవం మిగిలిపోతుందో అన్న ఆందోళన కంటిమీద కునుకులేకుండా చేస్తున్నట్లు తెలుస్తుంది.

ఓటర్లకు పండుగేపండుగా...

ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఇప్పటికే కొందరు కింది స్థాయి నాయకుల ద్వారా డబ్బు పంపిణీ కార్యక్రమానికి తెరలేపుతున్నట్లు తెలుస్తుంది గ్రామీణా ప్రాంతాల్లోని ఓటర్లకు ఓటుకు ఒక రేటును నిర్ణయించి కాసుల పంపిణికి కిందిస్థాయి నాయకులు శ్రీకారం చుట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైన మరో పక్షం రోజుల పాటు ఓటర్లకు పండుగేపండుగా అని చెప్పడంలో సందేహించాల్సిన పని లేదు.

కేసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

సూర్యాపేట టౌన్, నవంబర్ 16, (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఇక్కడి ప్రజలకు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజల ఆకాంక్షలను నేరవేర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, మరోసారి హ్యాట్రిక్ విజయాన్ని బిఆర్ఎస్ పార్టీకి అందించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. గురువారం పట్టణంలోని 6వ వార్డు దాసాయిగుడెంలో గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం పథకాలు తీసుకుని వచ్చారని, సూర్యాపేట నియోజకవర్గంలోని 2014 ముందు ఉన్న గత పాలకులు పట్టించుకోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచారని, పట్టణంలోని ప్రజలు గత పాలకుల హయంలో మూసి మురికి నీరు త్రాగేవరని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకంతో ఆ పరిస్థితిలేకుండా పోయిందని, అధికారంలో ఉన్న సమయంలో పైసా పని చేయని నాయకులు ఇప్పుడు మాయమాటలతో, మోసపూరిత హామీలతో మభ్యపెట్టెందుకు వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్మితే మోస పోతామని, అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటింటికి తిరుగుతు పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నడిగుడెం, నవంబర్ 16, (మనం న్యూస్) : ధాన్యంలోడుతో ఉన్న ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ముకుంధాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఏడుకొండలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పట్ల సైదులు తన వ్యవసాయ క్షేత్రంలోని వరి ధాన్యాన్ని బుధవారం రాత్రి సమయంలో ట్రాక్టర్‌లో పోసుకుని తన నివాసానికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ట్రాక్టర్‌కు తగలటంతో సైదులు మృతి చెందాడని తెలిపారు. మృతుడు సైదులు కూమారుడు నాగరాజు ఇచ్చిన పిర్యాధుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మాదిగలకు తీరని అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్

తుంగుతుర్తి, నవంబర్ 16, (మనం న్యూస్): నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీని గెలిపించే ప్రసక్తే లేదని ఆ సామాజిక వర్గం నాయకులు ఆకారపు సైదులు, తడకమళ్ల రవికూమార్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలను హత్యలు చేసి రౌడీలుగా మార్చిన చరిత్రను ఇంకా ప్రజలు మరువలేదని, అలాంటి పార్టీని గెలిపించేదేలేదని వెల్లడించారు. మా సామాజిక వర్గానికి తొమ్మిదిన్నర ఏండ్లలో ఎన్నో పదవులను ఇచ్చి, మా జాతి అభ్యున్నతికి కృషి చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు పూర్తి మద్దతు నిస్తామన్నారు. రాజకీయంగా అన్ని రంగాలలో తమకు సముచిత స్థానం ఇచ్చిన గాదరి కిషోర్‌కూమార్‌ను రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించుకుని అసెంబ్లీ పంపుతామని, గులాబి జెండాను నియోజకవర్గంలో ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపాక సోమయ్య, వెంకన్న, వీరయ్య, మనోజ్, చంటి, పరమేష్, పరుశురాములు, సోమేష్, విజయ్, వెంకన్న, సైదులు, మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎందుకు బాధితులకు సమాధానం చెప్పడం లేదు

సూర్యాపేట టౌన్, నవంబర్ 16, (మనం న్యూస్): మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి 42 మంది నిరుద్యోగుల నుండి 63 లక్షలు వసూలు చేసి మోసం చేసిన మంత్రికి బందువైన జిఎస్ సెక్యూరీటి మ్యాన్ పవర్ అవుట్ సోర్సింగ్ ఏజేన్సి నిర్వహకులు మధుసుధన్‌రెడ్డిపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో 20వ వార్డు కౌన్సిల ర్ అన్నెపర్తి రాజేష్, పెన్‌పహాడ్ మండలం సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శోభన్ బాబులు జానయ్య సమక్షంలో బిఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు ఎల్లప్పుడు అండగా ఉండి పని చేస్తున్న మంత్రి ఎందుకు నిరుద్యోగులను అన్యాయం చేసిన ఏజేన్సిపై చర్యలు తీసుకుని మీకు అండగా ఉంటానని వారితో చెప్పడంలేదని ప్రశ్నించారు. ఇలా మంత్రి జగదీష్‌రెడ్డి అగ్రకులాల వారికి లాబ్ధి చేకూరేలా వారికి వత్తాసుపలుకుతు, బహుజనలపై చూపుతున్న వైఖరి నచ్చకనే అధికార పార్టీ నుండి బడుగుబలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ బిఎస్పీలోకి చేరుతున్నారని, మంత్రి పక్కన ఉండే అగ్రకులాల వారిని ఒక విధంగా బహుజనలను ఒక విధంగా చూస్తాడని, ఆ అవమానాలు భరించలేక అనేక మంది బిఎస్పీలోకి చేరుతున్నారని, మంత్రిని కలవాలంటే ఎంతో ప్రయాసలు పడాల్సిన పరిస్థితి అని, ఆయన గెలుపు కొరకు కింది స్థాయి కార్యకర్త రాత్రి పగలు అంటు తేడాలేకుండా శ్రమిస్తే కనీసం వారి బాగోగులు పట్టించుకోలేదని, అగ్రకులాలకు చెందిన వ్యక్తులకు ఉన్న స్వేచ్ఛ ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులు, కార్యకర్తలకు లేదని, గౌరవ మార్యదలు ఇవ్వని పార్టి బిఆర్ఎస్ అని విమర్శించారు. ఇదేమని ప్రశ్నించిన బహుజనులపై అక్రమ కేసులుబనాయించి, హరిగోస పెడుతున్నాడని, బిఎస్పీలోకి చేరిన వారిని అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు పిలించి తనపై నిరాధరమైన తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని, మా జాతీ బిడ్డలు మా పార్టీలోకి వస్తుంటే అడ్డుకోడానికి నీవెవరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఏగ్రామానికి వెళ్లిన మంత్రిని అక్కడి ప్రజలు ఎదిరించి గెదువుతున్నారని, మంత్రిని ఎదిరించిన వీర వనితలు, రుద్రమాదేవిలు, నా ఆడబిడ్డల కాళ్లు కడిగితే తనని అపహస్యపాలు చేస్తున్నాడని, దొరా హంకారం ఎంతోకాలం చెల్లదని, ఇలాగే సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి ఇక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన తన కుడి, ఎడమ భుజాలను, ఎమ్మెల్యే గెలువనీయకుండా చేసి ఇక్కడి నుండి గెట్టించారని, నాడు భయటకు వెళ్లాలంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, చైతన్య వంతమైన ఇక్కడి ప్రజలు దీనిని ఆలోచించి బిఎస్పీని గెలిపించాలని కోరారు. దొరల అహంకారానికి గురై ఆత్మవంచనతో అక్కడే ఉండకుండా బహుజన బిడ్డనైన తనను ఎమ్మెల్యే గా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, గండూరి రమేష్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే గెలిపిస్తాయి

- ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- అభివృద్ధి చేశా ఆశీర్వధించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్(గరిడేపల్లి), నవంబర్ 16, (మనం న్యూస్): హుజూర్ నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్ళీ తనను గెలిపిస్తాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట, రామచంద్రాపురం, కొదండరాంపురం, ఎల్‌బీనగర్, అభిరెడ్డిగూడెం, లక్ష్మీపురం, సర్వారం, కొండాయిగూడెం, గానుగబండ, పరెడ్డిగూడెం, గారకుంటతండా, గంగానగరం, కలమలచెర్వు, సీత్లాతండా, వెంకట్‌రామపురం, గరిడేపల్లి, పొనుగోడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హమీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి

పాలకుర్తి, నవంబరు 16, (మనం న్యూస్): మండలంలోని గుడికుంట తండా, మంచుప్పుల, చెన్నూరు, మైలారం, సిర్సన్న గూడెం, వల్మీడీ, ముత్తారం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి గురువారం ప్రజలు బతుకమ్మలతో, బోనాలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. సినియర్ జర్నలిస్ట్ విఠల్ రావుతో నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తాన ని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ దన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటామని, తొర్రూరులో జరిగిన సభలో కేసీఆర్ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ ను కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని, తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని నియోజకవర్గం ప్రజల అభివద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

సూర్యాపేట టౌన్, నవంబర్ 16, (మనం న్యూస్): పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం, బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్‌లు తెలిపారు. గురువారం ఆలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో కార్తీక మాస పూజల కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల రోజుల పాటు ప్రతి రోజు ఉదయం ఆరు గంటల నుండి పది గంటల వరకు శ్రీ సత్యసాంబశివ స్వామికి భక్తులే స్వయంగా గర్భగుడిలో ప్రత్యేక అభిషేకాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా నాలుగు సోమవారాలు అభిషేకాలు, అన్నాభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం, ఆకాశదీప పూజ, శివలింగాకృతిలో దీపోత్సవ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 10న ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని పాత సూర్యాపేట స్టేజి నందుగల సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో కార్తీకవన సమారాధన మహోత్సవాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పబ్బా ప్రకాశ్, సోమ శ్రీశైలం, మల్లికార్జున్, ఆలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుకాణాలపై దాడులు

- 24కేసులు నమోదు, 2బైక్‌లు స్వాధీనం

హుజూర్‌నగర్, నవంబర్ 16, (మనం న్యూస్): నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 110బీర్లు, 235లీక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 24మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి, 2బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అవిరేణికుంట తండాకు చెందిన బానోత్ వేణు, ధారవత్ సంతోష్‌లు మోటర్ సైకిళ్పై తరలిస్తున్న 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని బైక్ సీజ్ చేయడం జరిగింది. మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన గురువారెడ్డి, వీరబాబులు 10లీటర్ల సారా తలిస్తుండగా సారాతో పాటు బైక్‌ను సీజ్ చేయడం జరిగింది. పలు తండాలు, గ్రామాల్లో సారా విక్రయిస్తున్న 9మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. లాలితండా, బిల్యానాయక్ తండా, కొత్త తండా శివార్లలో పొలాలలో దాచిన 3900 లీటర్ల బెల్లంవాష్‌ను ధ్వంసం చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగయ్య, రవి, నాగరాజు, నరేష్, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, డీటీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

మునుగోడును మరెంతో అభివృద్ధి చేసి చూపిస్తా గెలిపించండి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16, (మనం న్యూస్): కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు గెలిచి ఈ ప్రాంతం ఏమాత్రం చేయలేదని మునుగోడులో బిజేపి పార్టీని గెలిపిస్తే ఐదు ఎండ్లలోనే అన్ని రకాల వసతులతో అభివృద్ధి చేసి చూపెడుతామని మునుగోడు నియోజక వర్గ బిజేపి పార్టీ అభ్యర్ది చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి, గోల్లగూడెం, అల్లందేవిచేరువు, నాగవారిగూడెం, కొతులాపురం, గుడిమల్కాపురం, మహ్మదాబాద్, చిమిర్యాల, శేరిగూడెం, మర్రిగూడెం, సర్వేల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లేదని, చనిపోయిందని జేండాను కిందపడేసి పోయిన ఆహంకారీ రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారితే ఆదే పార్టీ జేండాను భూజాలపై వేసుకోని కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలను, పార్టీని కాపాడుకుంటు వచ్చి మునుగోడు నియోజక వర్గం నుండి పోటీ చేదాంమనుకుంటే రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి నోటి కాడి బుక్కను లాగేసుకున్నట్లు లాగేసుకున్నారని, అలాంటి ఆహంకారికి మునుగోడు ఎన్నికల్లో తగినబుద్ధి చేప్పాలని, తాను గెలిచిన మునుగోడులో ఏలాంటి అభివృద్ధి పను చేయలేదని, ఏ పనులు చేయలేని రాజగోపాల్‌రెడ్డిని తిరిగి ఏలా ఓట్లు అడగడానికి వచ్చారని అయన అన్నారు. మునుగోడులో బీఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రతి గ్రామంలో అన్నదమ్ముల ఇంట్ల పంచాయతీలు పెట్టి రాజకీయం చేస్తున్నారని, మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో ఏ ఒక్క పనుల చేయలేదన్నారు. ప్రతి ఇంటి ముందు వేసి సిసి రోడ్డ నిదులు కేంద్ర ప్రభుత్వ నిధులన్నారు. మునుగోడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాడానికే తప్ప ఏ పదవులు, డబ్బుల కోరకు ఆశించి రాలేదన్నారు. మునుగోడులో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు, ఇప్పటికైనా ఒక్కసారి బిజేపి పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. అల్లాందేవిచేర్వు గ్రామంలోని ఇద్దరు చిన్నారులు దాచిపెట్టుకున్న డబ్బులను చలమల్ల కృష్ణారెడ్డి ఖర్చుల నిమితం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్ గెలుపు కోసం స్రవంతి ప్రచారం

నస్పూర్, నవంబర్ 16, (మనం న్యూస్): బిజెపి అభ్యర్థి రఘునాథ్ ఎరవెల్లి గెలుపు కోసం ఆయన సతీమణి స్రవంతి జోరుగా ప్రచారం నిర్వహించారు. నస్పూర్ మున్సిపాలిటీ లోని సిసిసి కార్నర్‌లో శక్తి కేంద్రం ఇంచార్జి మల్కా రాజేశం ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి రఘునాథ్ ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్రం రమేష్, ఈర్ల సదానందం, సామ్రాజ్ రమేష్, బుద్ధె రాజన్న, కూన రాయమల్లు, రానవేణి శ్రీను, కుర్రే చక్రి, తడూరి మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బిఎస్పీ ప్రచారం

మందమర్రి, నవంబర్ 16, మనం న్యూస్ : చెన్నూర్ నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. గురువారం పట్టణంలోని 4వ వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసారపు మాట్లాడుతూ గుండె లోతుల్లో దాచుకున్న బహుజన వాదాన్ని ప్రజలు స్వచ్ఛందంగా వ్యక్తం చేస్తూ బిఎస్పి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గుణ, నాయకులు రాజేష్, సైదాల శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, కుమార్ మహిళా నాయకురాళ్లు విద్యావర్ధిని, భవాని, మేఘన, యువ నాయకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపిల నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

తిమ్మాపూర్, నవంబర్ 16, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన 200 మంది నాయకులు, కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కెడిఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి, మూడోసారి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ గెలవాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీకి మద్దతిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆశోద శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు బొజ్జ కొమురయ్య, నీలం కుమార్, ఆరెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో విస్తృత ప్రచారం

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 16, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం హుజరాబాద్ పట్టణంలో 25వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రణవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద బిక్షపతి, గడ్డం రాఘవేంద్ర, శ్రీలత, రజిత పాల్గొన్నారు.

ప్రవీణ్‌ను అరెస్ట్ చేయొద్దు: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 16 : బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతమంది బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. దీంతో ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఉత్తర్వులు వెలువడే వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు

- డిసెంబర్ 30 తరవాత బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉండదు..!
- కాంగ్రెస్ గెలుపు ఖాయం
- భట్టి సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం, నవంబర్ 16 (మ నం న్యూస్): నవంబర్ 30 తర్వా త బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్ర మార్క అన్నారు. ప్రజల సొమ్మును దోపిడీ చేసిన బీఆర్ఎస్‌ను పార ద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. ఖమ్మం జిల్లా మధిర మండలం రామచంద్రాపురంలో ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతోం దని తెలిపారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని భట్టి అన్నారు. ఫామ్ హౌస్‌లో పడుకునే కేసీఆర్‌కు ప్రజా సమస్యలను పరిష్కరించే సత్తా ఉందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు కోరుకుంటున్న ఆరు హామీలను అమలు చేస్తామని తెలిపారు. అలాంటి హామీలపై సంతకం చేసే ధైర్యం ఉందా? కేసీఆర్ను ప్రశ్నించారు. పాలకుడిగా మధిర ఓటర్లను ప్రశ్నించే వారిగా పెంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పాటైనా 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 30 తరవాత బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. 10 సంవత్సరాలు రాష్ట్ర సంపదను దోచుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు వదిలించు కోవాలనుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకరావాలని ప్రజలు సునామిలా ప్రభంజనం సృష్టించబోతున్నారని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ హయాంలో నియోజకవర్గంలో నిధులు వరదలా పారించామ న్నారు. జాలిముడి ప్రాజెక్టును నిర్మిచామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుండి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక నిన్న ఎర్రుపాలెం మండలంలో ఆయన ఎ న్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని పందుల మాదిరిగా దోచుకున్నారని ఆరోపించారు. విద్య, వైద్యం, రేషన్ కార్డు లేదని, పేదలకు సొంతింటి కల కూడా రావడం లేదని ప్రజలు గమనించాలన్నా రు. రానున్న 15 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. తనను గెలిపిస్తే మధిర అసెంబ్లీ నియోజకవర్గాన్ని మ రింత అభివృద్ధి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పోటీలో లేక పోవడంతో ఆ పార్టీ ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు దోమందుల సా మేలు వారికి మద్దతు తెలిపారు. భట్టి సమక్షంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. అభివృద్ధి దిశగా ప్రణాళికలు రచించేది కాంగ్రెస్ పార్టీనే అంటూ ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉండడం వల్లే ఇరిగేషన్ ప్రాజెక్టులు.. పవర్ ప్రాజెక్టులు నిర్మించామన్నారు. తెలంగాణలో పారే నీళ్లు.. వచ్చే వెలుగులన్నీ మేం క ట్టిన ప్రాజెక్టుల వల్లే జరుగుతోందన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులను మాత్రమే టేకప్ చేశారన్నారు. కాళేశ్వరం కుంగిపోయింది.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో నీళ్లే లేవన్నారు. యాదాద్రి, భద్రాద్రి వంటి పవర్ ప్రాజెక్టులని టేకప్ చేస్తే.. భద్రాద్రి మాత్రం ట్రయల్ రన్ నడుస్తోందన్నారు. అందుకే తెలంగాణలో పారే నీళ్లు.. వెలిగే వెలుగులన్నీ కాంగ్రెస్ చొరవ వల్లే జరిగిందన్నారు. పరిస్థితి ఇలా ఉంటే.. తానే చేశానని కేసీఆర్ చెప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారు. తెలంగాణ నిరుద్యోగ యువత కూలీ పనులకెళ్లే దుస్థితిలోకి కేసీఆర్ రాష్ట్రాన్ని నెట్టారని తీవ్రంగా మండిపడ్డారు భట్టి విక్రమార్క. బీటెక్, ఎంటెక్ చదువుకున్న వాళ్లు కూలీ పనులకెళ్లడం తెలంగాణ సమాజానికే అవమానమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోంది.. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్తో ఇచ్చాం.. కానీ కేసీఆర్ రూ.5 లక్షల అప్పులు తెచ్చారన్నారు. సంపదను కొద్ది ఫ్యూడల్సుకు పంచాలనేది కేసీఆర్ ఆలోచన అని ఆయన ఆరోపించారు. ఆస్తుల కల్పన.. సంపద సృష్టి దిశగా కేసీఆర్ ఆలోచనే లేదన్నారు. మధిరలో అగ్రో బేస్డ్ కంపెనీలు తెస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. అమూల్ తరహాలో పాడి రైతుల కోసం మహిళా సమాఖ్యల నేతృత్వంలో ప్రాజెక్టు మధిరకు తెస్తామన్నారు.

కాళేశ్వరం కుంగినట్లే.. కేసీఆర్ ప్రభుత్వం కుంగుతుంది

- కమిషన్ల కక్కుర్తితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రీ డిజైన్ చేశారు
- మూడేళ్ళు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగిపోవడం కేసీఆర్ దోపిడీకి నిదర్శనం
- కాంగ్రెస్ పార్టీ ఒక బలమైన శక్తిగా ఎదుగుతోంది
- ప్రొఫెసర్ కోదండరామ్

కోదాడ, నవంబర్ 16, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం అధికంగా ఉందని బిస్వాల్ కమిటీ నివేదిక వెల్లడించిందన్నారు. కాళేశ్వరం కుంగినట్లేకేసీఆర్ ప్రభుత్వం కుంగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఒక బలమైన శక్తిగా ఎదుగుతోందని ఆయన అన్నారు. సాధించి తెచ్చుకున్న తెలంగాణాను మాటల గారడితో ప్రజలను మోసం చేస్తుందని కోదండరాం విమర్శించారు. కమిషన్ల కక్కుర్తితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రీ డిజైన్ చేశారని, మూడేళ్ళు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగిపోవడం కేసీఆర్ దోపిడీకి నిదర్శనమన్నారు కోదండరాం. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు అన్యాయానికి గురయ్యాయని, రాష్ట్రంలో 1.90 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న..భర్తీ చేసేందుకు కేసీఆర్‌కు సమయం లేదన్నారు కోదండరాం. కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతలుతిప్పిపోతలే తప్ప ఉపయోగంలేదని కోదండరాం వెల్లడించారు. కేసీఆర్ విచ్చలవిడిగా లిక్కర్‌ను అందుబాటులో ఉంచి యువతను తాగుబోతులను చేశాడన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణాల్లో కోట్ల అవినీతి జరిగిందన్నారు. మళ్లీ కేసీఆర్ ని గెలిపిస్తే రాష్ట్రం కోలుకోవడం కష్టమవుతుందన్నారు.

నేడు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- ప్రజా సంక్షేమం లక్ష్యంగా హామీలు
- ఖర్గే చేతుల మీదుగా విడుదలకు సన్నాహాలు
- మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 16 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించాలని గట్టి పట్టుదలగా ఉంది. చాలా రోజుల కిందటే ఆరు గ్యారంటీల్ని ప్రకటించి..విస్తృతం గా ప్రజల్లోకి తీసుకెళ్లింది. అదే సమయంలో వివిధ వర్గాలకు డిక్లరేషన్లు ప్రకటించింది. అన్నీ కలిపి తాజాగా మేనిఫెస్టో ప్రకటించనుంది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే హైదరాబాద్ వేదికగా మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు కమటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు వెల్లడించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే పేదలకు పెళ్లిళ్లకు సాయం కింద రూ. లక్ష వరకూ నగదు ఇస్తున్నారు. ఆ నగదుతో పాటు ఇక నుంచి తులం బంగారం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టనున్నారు. అలాగే చాలా కాలం నంచి ధరణని రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ధరణి స్థానంలో భూభారతి అనే విధానాన్ని తెస్తామని.. ధరణిలో ఉన్న లోపాలన్నింటనీ సవరిస్తామని కాంగ్రెస్ పార్ట హామీ ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. అలాగే సిటిజన్ చార్ట్ కి చట్టబద్ధత కల్పించే ఆలోచనచేస్తున్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో తామ మూడోసారి గెలిస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా అదే హామీ ఇస్తోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని మేనిపెస్టోలో పెట్టే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ ప్రభుత్వం మొదట్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించుకుంద. ప్రకటనలు, సంచులు కూడా ఆర్డర్ ఇచ్చింది. కానీ సన్నబియ్యం పంపిణీ సాధ్యం కాదని తేలడంతో సన్నబియ్యం ఇస్తామని తాము ఎప్పుడూ చెప్పలేదని అప్పటి మంత్రి కొడాలి నాని ప్రకటించారు. ఆ తర్వాత సన్నబియ్యం ప్రస్తావన వైసీపీ తీసుకు రాలేదు. ఇప్పుడు తెలంగాణలో రెండు ప్రధాన పార్టీలు సన్నబియ్యం హామీ ఇస్తున్నాయి. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ బియ్యం లేకపోవడం వల్ల డబ్బుల ఇస్తోంది. అలాగే.. అమ్మ హస్తం పథకం పేరుతో 9 నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డు, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, వార్డు సభ్యులు గౌరవ వేతనం, ఎంబీసీ లకు ప్రత్యేక కార్పొరేషన్, ట్రాన్స్ జెండర్లకు ఆటోలు, ప్రత్యేక సంక్షేమ పథకాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను పెట్టనున్నట్లుగా మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ పార్టీ కన్నా మెరుగైన హామీలు ఇవ్వాలని ప్రజల్ని ఆకట్టుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ అంటే సంక్షేమ రాజ్యమని మరోసారి నిరూపిస్తామని అంటున్నారు.

ఏడాదిలోగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిప్పిస్తా

- చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, నవంబర్ 16, (మనం న్యూస్): తాను గెలిచిన సంవత్సరంలోగా జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. మంచిర్యాల లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రచారానికి వెళ్లిన సందర్భంగా చాలా మంది జర్నలిస్టులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ప్రధాన సమస్య అయిన నివేషనా స్థలాలను తప్పనిసరిగా అందించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అందరికీ అన్యాయమే జరిగిందని, సింగరేణిలో సైతం 20 వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేసి 30 నుండి 40 వేల వరకు ఉద్యోగాలు ఇప్పిచ్చే బాధ్యత తానూ తీసుకుంటానని హామీనిచ్చారు. 50 పడకల ఆస్పత్రి, చెన్నూరు పట్టణం రోడ్లలో సెంట్రల్ లైటింగ్ చూపెట్టి బాల్క సుమన్ అభివృద్ధి అంటున్నాడని ఎద్దేవా చేశారు. మంచిర్యాల నుంచి బెల్లంపల్లి వరకు మంచి గోదావారి నీటి పైప్ లైన్ మా నాన్న ,మజే కేంద్ర మంత్రి కాకా: హయములో వచ్చాయని, అలగే తను నేను ఎం.పి గా ఉన్నప్పుడు రామకృష్ణాపూర్ లో బ్రిడ్జ్ కోసం నిధులు మంజూర్ చేయించానని, అయితే రైల్వే బ్రిడ్జి ఇప్పటికి పూర్తి కాలేదని, ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చెన్నూరు లో ఉన్న వనరులను వాడుకోవాలని అన్నారు.ఈ సింగరేణి ప్రాంతం లో మైనింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని, యువత కోసం చెన్నూరు, రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంతాల్లో స్కిల్ డోవలెప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసానని, అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ను చెన్నూరు లో ఏర్పాటు చేస్తా నిని హామీ ఇస్తున్నానన్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాత సింగరేణిలో ఉద్యోగాలను తగ్గించారని, అండర్ గ్రౌండ్ బాయిలు కొత్తవి రాలేదని పైగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులు వచ్చాయని అన్నారు. బాల్క సుమన్ తనపి చేస్తున్న పలు ఆరోపణలు కొట్టి పారేసిన వివేక్ ప్రభుత్వంకు పన్ను కట్టి వ్యాపారం చేసే వ్యక్తిని తనని, బాల్క సుమన్ లాగా ఇసుక పన్ను ఎగ్గొట్టి సొమ్ము చేస్కోలేదని, నా లావాదేవీలు అన్ని లీగల్గా ఉంటాయని, ఏ ప్రభుత్వం తో నాకు సంబంధం లేదని, నా సంస్థలు అన్ని ప్రైవేట్ సంస్థలు నా లావాదేవీలతో ప్రజలకు నష్టం ఏమి ఉండదని స్పష్టత ఇచ్చారు. కేసీఆర్ కాళేశ్వరం, మిషిన్ భగీరథ స్కీంలతో కోట్ల రూపాయల ప్రజాధనం గొల్లగొట్టాడని, గ్రావిటీని పరిగణనలోకి తీసుకోకుండా కాళ్ళ దగ్గర కాళేశ్వరం కట్టిన తుగ్లక్ మన ముఖ్యమంత్రి అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ధరణి కాదు ఇక నుంచి భూ భారతి

- ధరణి స్థానంలో భూభారతి
- ఆడపిల్ల పెండ్లికి 1,00116, తులం బంగారం
- రేషన్‌లో సన్నబియ్యం.. విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నెట్
- జర్నలిస్టులకు మెట్రో ఫ్రీ, ఉద్యోగులకు పాత పింఛన్ సిస్టం
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కీలక అంశాలు

హైదరాబాద్, నవంబర్ 16, (మనం న్యూస్): కాంగ్రెస్ మ్యానిఫెస్టో నేడు విడుదల కాబోతోంది. ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి అప్ గ్రేడ్ యాప్ తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించబోతున్నట్టు తెలుస్తోంది. గతంలో భూభారతి పైలట్ ప్రాజెక్టును అప్పటి కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భూముల వివరాలను సేకరించింది. డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా దానిని మళ్లీ తెస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుంది. ఇప్పటి వరకు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతోపాటు రేషన్ కార్డ్ హోల్డర్లకు సన్నబియ్యం అందించడంతోపాటు అమ్మహస్తం పేరిట 9 నిత్యావసర సరుకులు ఉచితంగా అందిస్తామని పేర్కొంటున్నట్టు సమాచారం. అభయహస్తం పునరుద్ధరిస్తామని, ఎంబీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపే చాన్స్ ఉంది. గ్రామాల్లోని వార్డు సభ్యులకూ గౌరవ వేతనం అందించే అంశాన్నీ మ్యానిఫెస్టోలో పెట్టినట్టు సమాచారం. జర్నలిస్టులకు మెట్రోలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పనుంది. ఇందుకోసం పాసులు జారీ చేయనున్నట్టు వివరించనుంది. మీడియా కమిషన్ ఏర్పాటు చేయనన్నట్టు తెలిపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వనుంది. విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పిచే హామీని మ్యానిఫెస్టోలో పెట్టినట్టు సమాచారం. నిరుద్యోగులకుఉద్యోగాలు, ఆటో వాలాకు ఆర్థిక సాయం ఇంకా అనేక అంశాలను కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పొందుపర్చినట్టు తెలుస్తోంది.

తీవ్ర వాయుగుండం.. విస్తారంగా వర్షాలు

- 24 గంటల్లో బంగాళాఖాతంలో 'మిధిలి తుఫాన్'..

హైదరాబాద్/అమరావతి, నవంబర్ 16 (మనం న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరో 24 గంటల్లో తుఫానుగా మారుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. తుఫానుగా మారిన తర్వాత బంగ్లాదేశ్‌లో తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించింది. బలమైన అల్పపీడనం ఉత్తర-ఈశాన్య దిశగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని, ఇది తుఫానుగా మారిన తర్వాత 'మిధిలీ'గా పేరు పెట్టనున్నట్లు ఐఎండీ తెలిపింది. ఈ పేరున మాల్దీవులు సూచించింది. మిధిలీ తుఫాన్ శనివారం ఉదయం బంగ్లాదేశ్ లోని ఖేపుపరా, మోంగ్లా మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉంది. గురువారం ఉదయం 8.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నానికి తూర్పు-ఆగ్నేయంగా 390 కిలోమీటర్లు, ఒడిశాలోని పారాదీప్‌కు దక్షిణం ఆగ్నేయంగా 320 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ వ్యవస్థ కేంద్రీకృతమై ఉన్నట్లు ఐఎండీ తన ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతూ.. 24 గంటల్లో తుఫానుగా బలపడి బంగ్లాదేశ్ తీరాన్ని మోంగ్లా, ఖేపుపరా మధ్య 60-70 కిలోమీటర్ల వేగంతో దాటే అవకాశం ఉందని, తెల్లవారుజామున 80 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను ప్రభావంతో ఒడిశాలోని అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 40 కి.మీ నుంచి 70కి.మీ వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. పశ్చిమబెంగాల్‌లోని కోస్తా జిల్లాల్లో గురు, శుక్ర వారాల్లో, ఉత్తర ఒడిశాలోని కోస్తా జిల్లాల్లో గురువారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. నాగాలాండ్, మణిపూర్, మిజో రాం, త్రిపుర, దక్షిణ అస్సాం, తూర్పు మేఘాలయ ప్రాంతాల్లో గురువారం నుంచి శనివారం వరకు తెలికపాటి నుంచి మోస్తా రు వర్షాలు కురసే అవకాశం ఉంది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు శనివారం వరకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించింది. ప్రస్తుతం ఉన్న నమూనాల ప్రకారం తుఫాన్ బంగ్లాదేశ్ తీరం వైపు కదులుతు న్నట్లు ఐఎండీ తెలిపింది.

బిజెపికి ఓటు వేస్తే ఉచిత విద్య, వైద్యం

- ఈటల జమున

వీణవంక-నవంబర్ 16, (మనంన్యూస్): బిజెపి పార్టీ కి ఓటు వేసి గెలిపించుకుంటే రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందిస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. గురువారం మండలంలోని పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, శ్రీరాములపేట, మల్లారెడ్డిపల్లి, కిష్టంపేట గ్రామాలలో నిర్వహించిన బిజేపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జమునకు కళాకారుల డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటాల మధ్య ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందించేది బిజేపి పార్టీ అని బిజేపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో శాసనసభ్యులు ఈటల రాజేందర్ వేల కోట్ల రూపాయలతో ఆసుపత్రులు, కళాశాలలు, పాఠశాలలు, సంక్షేమహాస్టల్స్ భవనాలు నిర్మించారని, గతంలో ఆరోగ్యశాఖమంత్రిగా ఉన్న సమయంలో కరోన కట్టడికి రేయింబవళ్లు ప్రజల కోసం పని చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కృషి చేశారని తెలిపారు రాష్ట్రంలో నిరుద్యోగుల చాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కెసీఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలము పువ్వుగుర్తుకు ఓటు వేసి రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మారం తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, పుప్పాల రఘు, పెద్ది మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి, కొల్లూరి సంధ్యబాపురావు,బొబ్బల విజయ్‌రెడ్డి, గాజుల ప్రసన్న, ఎనగంటి విజయశ్రీనివాస్, మేకల ఎల్లారెడ్డి, నాయకులు బొంగోని సదానందం, బొబ్బల దామోదర్‌రెడ్డి, పురంశెట్టి కమలాకర్, దాగు అశోక్‌రెడ్డి, మోర్తాల రఘువరణ్, దూలం సురేష్, అబ్దుల్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో నేరెళ్ల బాధితుని నిరసన

- కెటిఆర్ వల్లే తమ జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన

సిరిసిల్ల అర్బన్, నవంబర్ 16, (మనం న్యూస్): కెటిఆర్ వల్ల తమ జీవితాలు నాశనం అయ్యాయని పేర్కొంటూ నేరెళ్ల బాధితుడు హరీష్ నిరసన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కెటిఆర్‌తోపాటు ఇద్దరి పోలీసు అధికారుల ఫొటోలతో కూడిన ప్లకార్డును ప్రదర్శిస్తూ రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హరీష్‌మాట్లాడుతూ అధికారం ఉంటే ఏమైనా చేయొచ్చా, కేటీఆర్ మా జీవితాలను నాశనం చేసిండు, విశ్వజిత్ కంపాటికి ఆ హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. తప్పు చేసిన వారికి ప్రమోషన్లు ఏ తప్పు ఎరుగని మాకు శిక్షలా అంటూ రోడ్డు మీద పడుకొని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. ఇంకా దళితుల పేర్లు చెప్పుకొని ఓట్లు అడుక్కునేందుకు వస్తున్నారా..? అని రాజకీయ నాయకులను ప్రశ్నించారు. ఈ నిరసన సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని హరీష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం

- ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు సాగుతోన్న కవ్వంపల్లి

శంకరపట్నం, నవంబర్ 16, (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. గురువారం శంకరపట్నం మండలం రాజాపూర్, కాచాపూర్, గద్దపాక, ధర్మారం, కన్నాపూర్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించగా, ప్రజలు, మహిళలు మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ తనకు మద్దతు పలికి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు దుర్గపు తిరుపతి, చందు, యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

వీణవంక, నవంబర్ 16, (మనం న్యూస్) మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని బిజేపి, మైనార్టీ సంఘానికి చెందిన పలువురు గురువారం మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఎంపీటీసీల పోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కటుకూరి మధుసూదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కాంతాల రాజిరెడ్డిల ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కౌశిక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా బిజేపి పార్టీలో పని చేసిన ఎలాంటి గుర్తింపు లేక విరక్తి చెందామని, కౌశిక్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంతాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మల్లయ్య, యూత్ అధ్యక్షులు గాజుల విజయ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ పని చేస్తుంది

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే కర్ణాటక ప్రజల కష్టాలు మనకు వస్తాయి..
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, నవంబర్ 16, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షమపథకాలు, అభివృద్ధిని చూసిన ప్రజలు బిఆర్ఎస్‌కు మళ్లీ పట్టంకడుతుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని శ్రీరాములపేట, కోర్కల్, నర్సింహులపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలు మంగళహారతులతో అడుగడుగన కౌశిక్‌రెడ్డి కి నీరాజనాలు పలికారు.డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కర్ణాటక రాష్ట్ర ప్రజల కష్టాలు తెలంగాణకు తప్పవని ప్రజలు ఆలోచించాలని, తెలంగాణ ఏర్పాటు నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ముఖంలో ఆనందం చూస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24గంటల కరెంట్‌తో పాటు రైతు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. రైతు పంట పెట్టుబడి కోసం రైతుబంధు ఇచ్చి ఆదుకున్నారని, కేసీఆర్ మరోసారి పేద ప్రజల కోసం మేనిఫెస్టోను రూపొందించారని, ఈ మేనిఫెస్టో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు, ఆరోగ్యశ్రీని 15లక్షలకు పెంచుతుందని, ప్రతి కుటుంబానికి కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకంతో 5లక్షల ఉచిత భీమా అందిస్తుందని, గ్యాస్ సిలిండర్ ని400 రూపాయాలకు అందిస్తుందని ప్రజలకు వివరించారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాలలోపు హుజురాబాద్‌ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి, కాంగ్రెస్ పార్టీ ల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కౌశిక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిలా అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంది సమ్మిరెడ్డి, రాకేష్ సంపత్, తిరుపతిగౌడ్, సర్పంచ్ మర్రి వరలక్ష్మి స్వామి యాదవ్, ఎంపీటీసీ స్వరూప సమ్మయ్య, వెంకటేష్, దూలం సమ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే కర్ణాటక ప్రజల కష్టాలుమనకు వస్తాయి.

బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు రవీందర్

కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 16, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ గురువారం బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తూ రెండు సార్లు మండల కేంద్ర సర్పంచ్ గా, సింగిల్ విండో డైరెక్టర్ గా, ప్రస్తుతం జెడ్పీటీసీ సభ్యునిగా తనను గెలిపించి ఆశీర్వదించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 15 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షునిగా తనకు సహకరించిన కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి 22 సంవత్సరాల కాలం ఉద్యమం కోసం, పార్టీ నిర్మాణానికి కృషి చేసిన తగి న గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నిస్వార్థమైన, నిఖార్సుగా పనిచేసిన ఉద్యమ కారులకు కనీస గుర్తింపు, గౌరవం దక్కడం లేదని పేర్కొన్నారు. ఉద్యమ ద్రోహులకు, పారచ్యూట్ లీదర్లకు, భజన పరులకు, చెంచాగిరి చేసే వాళ్లకు ప్రాధాన్యం ఉందన్నారు. బిఆర్ఎస్‌లో కార్లు, ఖద్దరు, కరెన్సీ ఉన్నవాళ్లే రాజ్యమేలుతున్నారని, దళిత బహుజన నాయకులకు స్థానం లేదని రవీందర్ పేర్కొన్నారు. ఉద్యోగాలు లేని నిరుద్యోగ యువత, మహిళా పావలా వడ్డీ రుణాలు లేక నిర్వీర్యం అవుతుందన్నారు. రైతు బంధు, రుణమాఫీ పథకాలు లోపభూయిష్టమయ్యాయని ఆరోపించారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూం నిర్మాణం కాలేదని, బీసి బంధు చేతివాటం అని, దళిత బంధు ఊసే లేదన్నారు. అభివృద్ధి విషయంలో పక్క నియోజకవర్గాలు సత్వర అభివృద్ధి సాధించాయని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికాక పోవడానికి, సమగ్ర అభివృద్ధి సాధించక పోవడానికి స్థానిక నాయకుని అసమర్థత కారణమన్నారు. ఈ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీని ఓడించేందుకు తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యులైన సబ్బండ కులాలు, సకల జనులు మరో సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణకు నడుం బిగించాలన్నారు.

అయ్యో పాపమని ఓటు వేయడం నిరుద్యోగ పాలిట శాపమైంది

- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుంది...
- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్

గోదావరిఖని, నవంబర్ 16, (మనం న్యూస్): అయ్యో పాపం అని ఓటు వేసి గెలిపించిన బిఆర్ఎస్, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని రామగుండం అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం 8 ఇంక్లైన్ కాలనీ 15,16,17,18,19వ డివిజన్‌లలో రాజ్ ఠాకూర్ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను బొందపెట్టే సమయం వచ్చిందన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆధార్ కార్డు ఉంటే చాలు మహిళలకు బస్సులో ఉచితంగా ప్రయాణం, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తామనీ, దాంతోపాటు ఆరోగ్యశ్రీ కింద 10లక్షలు రూపాయలు ఇస్తామని అన్నారు. 500కే గ్యాస్ సిలిండర్, పెళ్లి అయిన మహిళలకు నెలకు 2500 రూపాయలు, రేషన్ షాప్‌లో 9రకాల వస్తువులు ఇస్తామని.. రైతులకు 2లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని వివరించారు. రామగుండం ప్రాంతాన్ని సమస్యల గుండంగా చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. దోపిడి, గడిల పాలన చేస్తున్న బీఆర్ఎస్ ను గద్దె దించాలని కోరారు. బూడిద దోపిడి, ఇసుక దోపిడి, భూముల దోపిడి, కొలువుల దోపిడి చేసిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని, డివిజన్లో రోడ్లు, డైనెజీ, నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరాని తెలిపారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను బానిసలు చెయ్యాలని చూస్తున్నరాని అన్నారు. ఈ నెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని, రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

టిజిపిఎ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉప్పులేటి నరేష్

మందమర్రి, నవంబర్ 16, (మనం న్యూస్): తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జిగా మందమర్రి పట్టణం శ్రీపతి నగర్ కు చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరి యాదయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి గురుకులాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృ ద్ధికి గత ఐదేళ్లుగా కృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ ను ఈ పదవిలో నియ మించినట్లు అయన పేర్కొన్నారు. మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లాలో టిజిపిఏ గురుకులాల జిల్లా కమిటీ లను ఏర్పాటు చేసి బ లోపేతం చేయాలని లేఖలో అదేశించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరే ష్ మాట్లాడుతూ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్యకు, రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊటుకూరి జాన్ కుమార్‌కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కు మార్‌కు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దారా మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

నడిపెల్లిని గెలిపించాలని ప్రచారం

మంచిర్యాల, నవంబర్ 16, (మనం న్యూస్): మంచిర్యాల నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావును మరోసారి గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక 31 వార్డులో గురువారం గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్ సురేష్ బల్దా ఆధ్వ ర్యంలో రాంనగర్, గర్మిల్ల, రైల్వే ఓవర్ బ్రిడ్జి, శ్రీనివాస టాకీస్, మార్కెట్ మెయిన్ రోడ్ ప్రాంతాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో పార్టీ పథకాల ను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గొంగళ్ళ శంకర్, మహిళ నాయకు రాలు అనిత, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ప్రజల విరాళాలు

- ఓట్లు వేసి గెలిపిస్తామంటున్న ప్రజలు

జగిత్యాల, నవంబర్ 16, (మనం న్యూస్): జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి ప్రజలు ఎన్నికల ఖర్చుల కోసం విరాళాలు అందిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలో చిన్న పిల్లలు తమ కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులు, పేరెంట్స్ చిన్న చిన్న అవసరాలకు ఇచ్చిన డబ్బులను దాచుకుని జీవన్ రెడ్డికి విరాళాలు ఇస్తూ నాయకుడిపై అభిమానాన్ని చాటుకుంటున్నారు. గురువారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన జీవన్ రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూనే తమకు తోచినంత జగిత్యాల అర్బన్ మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన మద్దెల ఈశ్వరమ్మ వెయ్యి రూపాయలు, గడ్డం భూమరెడ్డి 50 వేలు, వంజరిపల్లె గ్రామంలో లవంగ లచ్చాం 5 వేల రూపాయలు విరాళంగా జీవన్ రెడ్డికి అందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న జీవన్‌రెడ్డికి ఓటువేసి గెలిపిస్తామంటూ అన్నివర్గాల ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

బిఆర్ఎస్‌లోకి చేరికలు

హుజురాబాద్ టౌన్, నవంబర్ 16 (మనం న్యూస్): హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో బిజెపికి చెందిన 30 మంది యువకులకు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తొగరు శివకృష్ణ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నట్లుగా వివరించడంలో యువత ముందుండాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో కొండపాక రాజు, ఏనుగు మహిపాల్ రెడ్డి, ఇల్లందుల నవీన్, సుంకర ప్రణయ్, అల్లే శ్రీనివాస్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అంబాల రవికాంత్, సుంకరి రాజమౌళి, కాటబోయిన రాజకుమార్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో నేతన్న బలన్మరణం

సిరిసిల్ల అర్బన్, నవంబర్ 16 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణం పద్మనగర్ కు చెందిన నేత కుటుంబానికి చెందిన మంగళంపల్లి సాయిచంద్ అప్పుల బాధ తో గురువారం మానేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. నేత కార్మికుడైన తండ్రి లక్ష్మణ్ పక్షవాతానికి గురై, తల్లి చిలుకమ్మ గుండె జబ్బుతో బాధపడుతూ మంచాన పడ్డారు. నిరుపేద నేత కుటుంబానికి చెందిన సాయి తల్లిదండ్రుల ఆరోగ్యం బాగు చేయడానికి సుమారు పది లక్షల వరకు అప్పు చేశారు. చేసిన అప్పులు తీర్చలేక, జీవనోపాధి కరవై మనస్థాపానికి గురైన సాయిచంద్ మానేరు కరకట్ట వద్ద నీటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉష, శ్రీవాణి ఉన్నారు. కుటుంబాన్ని పోషించే వాడే కానరాని లోకాలకు వెళ్లడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

జోరుగా రసమయి ప్రచారం

- ఘన స్వాగతం పలికిన ప్రజలు

శంకరపట్నం, నవంబర్ 16, (మనం న్యూస్): శంకరపట్నం మండలం కరీంపేట, ఆముదాలపల్లి, ఇప్పలపల్లి, వంకాయగూడెం తాడికల్ గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బతుకమ్మలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమం సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో ఊర్లలోకి వచ్చే కాంగ్రెస్ ను ప్రజలు బంగాళాఖాతంలో కలపాలన్నారు. అరవై ఏళ్లలో లేని గ్యారెంటీలు ఇప్పుడెందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజల బతుకులు ఆగమైతాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు ఉండేవని, కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలంటే మరోసారి బిఆర్ఎస్ కారు గుర్తుపై ఓటేసి ఘన విజయాన్ని అందించాలని రసమయి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమైంది

- ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారు
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్

కొత్తపల్లి, నవంబర్ 16, (మనం న్యూస్): కరీంనగర్ లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్నందించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి, ఇందిరమ్మపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు, మహిళలు మంగళహారతులు, పుష్పగుచ్చాలతో శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రధానంగా మహిళలు ఆయన నుదుట తిలకం దిద్ది మీకు మేమున్నామంటూ భరోసాను కల్పించారు. పురమల్ల శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. గ్రామంలో యువత తాయిలాలకు ఆశపడి పూటకు ఒక పార్టీ మార్చే కార్యకర్తలుగా తయారవుతున్నారని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కోట్లు కుమ్మరించినా, ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తాను ఘన విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్

పార్టీ మండల ఉపాధ్యక్షులు కోడూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మునిగల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని గణేష్, సీనియర్ నాయకులు కోడూరి శ్రీనివాస్, అరెపెల్లి రవీందర్, సంజీవ్, యాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలపై ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ముత్తారం, నవంబర్ 16, మనం న్యూస్ : ముత్తారం మండలం లోని పారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లోని గడపగడపకు గ్యారంటీ పథకాల కార్డులను అందజేస్తు శ్రీధర్ బాబును ఎమ్మెల్యేగా మరో మారు గెలిపించి మంథని నియోజకవర్గాన్ని, అభివృద్ధి పథంలో నడిపించాలని, రాష్ట్రంలో దొరలకు ప్రజలకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజల తెలంగాణ రావాలంటే త్వరలో తెలంగాణ కూలిపోవాలని,రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముత్తారం మండల అధ్యక్షులు ఏడవేన సంపత్,ఎస్సీ సెల్ నాయకులు మంథని సమ్మయ్య,ఆర్ల నారాయణ, ఎస్సీ సెల్ పారుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, బిఆర్ఎస్ మీద ప్రేమతో నామినేషన్‌ను ఉపసంహరించుకున్న

- నాగినేని జగదీశ్వరరావు

ముత్తారం, నవంబర్ 16, మనం న్యూస్ : ముత్తారం కేసీఆర్ మీద ప్రేమతోటే మంథని నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి ఉపసహరించుకున్నానని మంథని ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టమధును మంథని నియోజకవర్గ ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించాలని ముత్తారం ప్రెస్ క్లబ్ లో నాగినేని జగదీశ్వరరావు కోరారు. విలేకరుల సమావేశంలో జగదీశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్ర సృష్టించాడని రాబోయే ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మరో చరిత్ర సృష్టిస్తాడని జగదీశ్వర్ రావు అన్నారు.పుట్ట మధును మంథని నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగదీశ్వరరావు కోరారు.కారు గెలిస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలే మూడోసారి ముచ్చటగా తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి,మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు కలవేన బాలమల్లు,అమ్ముకుమార్, పరిపాటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వంలో దూసుకుపోతున్న గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16, (మనం న్యూస్): ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వేములవాడ బిఎస్పీ అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం పల్లిమక్త గ్రామంలో రోడ్ షో నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు మాయ మాటలు చెప్పే నాయకులను నమ్మి మోసోవద్దన్నారు. ఒక్కసారి ఆలోచన చేసి మన ప్రాంతం అభివృద్ధి కోసం మంచి నాయకుడినీ ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఓటు తోనే మార్పు సాధ్యమవుతుందని, వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే బీఎస్పీ పార్టీనీ ప్రజలు ఎన్నుకోవాలని కోరారు.ఈ ఎన్నికల్లో ప్రజలు ఏనుగు గుర్తు పైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.పదవి లేనప్పుడే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించానని, ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని హైదరాబాద్ పట్టణాన్ని తలపించేలా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

రామకృష్ణాపూర్, నవంబర్ 16, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల సందర్భంగా ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా భరోసాను కల్పిస్తూ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామకష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక రామాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, కాసిపేట్ ఎస్ఐ గంగారాం, మందమర్రి ఎస్సై హరిశేఖర్, పోలీసు, కేంద్ర బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపిని గెలిపించి ధర్మాన్ని కాపాడండి

- బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్
- ఆరెపల్లి గెలుపు కోసం ప్రత్యేక పూజలు

తిమ్మాపూర్, నవంబర్ 16, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఘన విజయాన్ని అందించి, ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని మానకొండూరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ తెలిపారు. గురువారం గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి, యాస్వాడ, గన్నేరు వరం, చాకలివానిపల్లి, పారువెల్ల, కాసింపేట, సాంబాయిపల్లి, మైలారం తదితర గ్రామాలలో బిజెపి ప్రజా దీవెన యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మోహన్ కు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి మధ్యే జరిగే ప్రజా సంగ్రామంలో ధర్మం గెలవాలంటే ప్రజలు బిజెపికి మద్దతు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో బిజెపి కి నిశ్శబ్ద ఓటు బ్యాంకు ఉంది అనేది వాస్తవ మని, గత లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లే ఇందుకు నిదర్శనమన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఎదురుగాలి ఉందనే విషయాన్ని ప్రజలతో పాటు సర్వే సంస్థలు కూడా చెప్తున్నాయని అన్నారు. స్వార్థ అవకాశవాద, రాజకీయాలు చేసే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని అవినీతి, అరాచక పాలనను అంతమొందించాలంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వంతోనే రాష్ట్రం లో అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందనేది ప్రజలు గ్రహించాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలంటే ప్రజలు బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌తో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆరెపల్లి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూరు శాసనసభ్యులుగా ఆరెపల్లి మోహన్ విజయం సాధించాలని కోరుతూ తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామానికి చెందిన అల్లాడి రఘునాథరావు గురువారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, చందనం అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆరేపల్లి మోహన్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం దేవాలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇస్తానని దేవుని మొక్కుకొని, ముడుపు కట్టారు.

కోరుకంటి చొరవతోనే మాకు న్యాయం జరిగింది

- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు

గోదావరిఖని, నవంబర్ 16, (మనం న్యూస్): రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ చొరవ వల్లనే తమకు న్యాయం జరిగిందని, ఆయన కృషితోనే తమ డబ్బులు తిరిగి వచ్చాయని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు వెల్లడించారు. గురువారం కోరుకంటి చందర్‌ను కలిసిన వారు ఆయనకు మద్దతు తెలిపారు. కోరుకంటి చందర్ చేసిన కృషి వలనే కాంట్రాక్టుల వద్ద నుండి తమకు డబ్బులు తిరిగి వచ్చాయన్నారు. రాబోయే ఎన్నికల్లో చందర్ గెలుపు కోసం పని చేస్తామని ప్రకటించారు.

జోరందుకున్న రఘునాథ్ ప్రచారం

మంచిర్యాల, నవంబర్ 16, (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి ఎన్నికల ప్రచార పర్వంలో జోరు కొనసాగిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలను కలుస్తూ అవినీతి, అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలంటే కమలం పువ్వుపై ఓటు వేసి బిజెపికి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక రామ్ నగర్, టీచర్స్ కాలనీ, కాలేజ్ రోడ్‌లో ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ రాంనగర్, ఎల్ఐసి కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీల్లో ప్రతి వర్షాకాలం వరదల సమస్య తీవ్రంగా ఉందని, ఇళ్ళు కూలిపోవడంతో పాటు ఆస్తి నష్టం జరుగుతుందని తాము అధికారంలోకి వస్తే శాశ్వత పరిస్కారం చూపుతామని తెలిపారు. రాళ్ల వాగు మీద కరకట్ట నిర్మించడంతో పాటు నష్టపోయిన వారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాశెట్టి నాగేశ్వర్ రావు, కిషోర్ పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (మనం న్యూస్): ఈ నెల 30 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో వంద శాతం ఓటింగ్ జరిపించడంలో బూత్ స్థాయి అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారికలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చొప్పదండి నియోజక వర్గస్థాయి బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, రెవెన్యూ అధికారులతో ఓటర్ స్లిప్పుల పంపిణి పై దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బిఎల్ఓ వారి పోలింగ్ బూత్‌లను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, పోలింగ్ కు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు అవగాహన పోస్టర్లను అతికించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నెంబర్, బిఎల్ఓ పేరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. బిఎల్ఓ లకు పోలింగ్ బూత్ వారిగా అందించిన ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా ఓటరుకు అందించాలని, ప్రతి కుటుంబానికి ఒక ఓటరుకు సలహాలు, సూచనలను తెలిపే గైడ్ అందించి, ఆ ఇంటినుండి ఒక ఓటరు సంతకం లేదా వేళిముద్రను తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటర్లు పోలింగ్ రోజున వారికి ఇచ్చిన ఓటురు స్లిప్పులతో పాటు గుర్తించబడిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఎదో ఒకటి పోలింగ్ కేంద్రానికి తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్లు తక్కువగా ఉండే చోట ఉన్న బిఎల్ఓ లు వారి పనిపూర్తయిన తరువాత ఓటర్లు ఎక్కువగా ఉండే బిఎల్ఓ లకు సహాయాన్ని అందించాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణిని రెండు నుండి మూడు రోజులలో పూర్తిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో కూలీ పనులకు వెళ్లే వారు ఇంటి వద్ద ఉండే సమయంలో వారికి స్లిప్పులను అందించేలా ప్రణాళికను రూపొందించుకొవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణికి సంబంధించిన నివేధికను ప్రతిరోజు అందించాలని తెలిపారు. బిఎల్ఓల పనితీరును సూపర్ వైజర్లు, సూపర్ వైజర్ల పనితీరును రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జిల్లా స్థాయిలో ఆకస్మిక తనిఖీలను కూడా చేస్తానని తెలిపారు. చొప్పదండి రిటర్నింగ్ అధికారి, ఎసిఎల్బి ప్రవుల్ దేశాయ్ మాట్లాడుతూ, ప్రతి బిఎల్ఓ వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణికి ప్రణాళికను రూపొందించుకొని పకడ్బందీగా పనులు పూర్తిచేయాలని, ఎక్కడైన ఓటరు స్లిప్పులు గాని వారికి ఇచ్చిన రికార్డులు ఎవైన బయట పడేసినట్లు దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు కనీసం 400 మంది ఓటర్లకు స్లిప్పులను అందజేసేలా ప్రణాళికను రూపొందించుకొవాలని సూచించారు. ప్రతి బిఎల్ఓ సెక్టోరల్ అధికారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ రెవెన్యూ అధికారులు, బిఎల్ఓలు, సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

ఓటు హక్కును వంద శాతం సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (మనం న్యూస్): భారత రాజ్యంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును థర్డ్ జెండర్లు నూరుశాతం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఓటు హక్కు పై స్థానిక స్వశక్తి కళాశాలలో థర్డ్ జెండర్‌లకు నిర్వహించిన స్వీప్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన 56 మంది థర్డ్ జెండర్లకు ఓటు హక్కు కల్పించడం జరిగిందని, ఓటుహక్కు ఉన్న వారు నూటికి నూరుశాతం ఓటు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు గుర్తింపు కార్డును కలిగి ఉండాలని, అప్పుడే భారత పౌరులుగా గుర్తించబడతారని పేర్కొన్నారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా తాను విధులు నిర్వహించిన కాలంలో థర్డ్ జెండర్ల సంఘాలతో నర్సరీల నిర్వహణ, పార్కుల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలతో పాటు ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేసినట్లు గుర్తుచేసుకున్నారు. జిల్లాలోని ఓటు హక్కు ఉన్న 56మంది థర్డ్ జెండర్లు వంద శాతం వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా మిగిలిన వారికి ఆదర్శంగా నిలిచి, ఓటుహక్కును సంపూర్ణంగా వినియోగించుకున్న జిల్లాగా కరీంనగర్ కు పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. థర్డ్ జెండర్లు తక్కువగా ఉన్నచోట స్వయం సహాయక సంఘాల స్థాపనలకు ఇబ్బందులు ఎదురయినట్లయితే మెప్మా ద్వారా సంఘాలను బలోపేతం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓను ఆదేశించారు. ఆధార్, ఆహార భద్రత కార్డు ఎ విధంగా ఉన్నాయో అదే విధంగా అర్హులైన ప్రతిఒక్కరికి ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డులు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమం చివరగా ఓటు ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, డిఆర్డిఓ శ్రీలత, సఖీ కేంద్రం నిర్వాహకురాలు లక్ష్మి, పిడి, మైత్రి ఎఎన్జిఓ విజయలక్ష్మీ, ఇతర అధికారుల, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కెసిఆర్ లక్ష్యం

- గ్రామాల్లో గౌడ కులస్తులది కీలక పాత్ర
- గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కెప్టెన్ లక్ష్మీకాంతారావు

చిగురుమామిడి, నవంబర్ 16, (మనం న్యూస్): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కెసిఆర్ లక్ష్యమని రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలోని రాహుల్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గౌడ కుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నాడు ప్రాంతంలో నీటి కొరత ఉండేదని సాగునీరుకి అనేక అవస్థలు పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కృష్ణ గోదావరి జలాలతో వరద కాలువల ద్వారా చెరువుకుంటలను నింపి బీడు పడ్డ భూములను సస్యశ్యామలం చేశారన్నారు. అరకొర కరెంటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను రైతులను 24 గంటల కరెంటు అందించి నాణ్యమైన కరెంటును అందిస్తున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు మేధా సంపన్నులని గ్రామంలో గౌడ కులస్తుల పాత్ర కీలకమైందన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజల మనసులు ఎరిగిన గౌడ కులస్తులు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు. గౌడ కులస్తులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని వారి సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణలోని ప్రతి వ్యక్తి బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ విజయాన్ని అందించాలని కెప్టెన్ పిలుపునిచ్చారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో గీత కార్మికుల పైన అనేకమైన వేధింపులు ఉండేవని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వేధింపులు తగ్గాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకొని గౌడ కులస్తుల అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వంగర రవీందర్ గౌడ్, మహేందర్ పల్లి జడ్పిటిసి రవీందర్ గౌడ్, నాయకులు ఆకుల మొగిలి గౌడ్, చిట్యాల శ్రీనివాస్ గౌడ్, బండారిపల్లి చంద్ర గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, వీరగోని విజ్జగిరి, బూరుగు రాజయ్య గౌడ్, సంపత్ గౌడ్, పులి పరశురాములగౌడ్ ,బత్తిని మల్లేశం గౌడ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి చిన్న రాజయ్య గౌడ్, తాళ్లపల్లి సంపత్ కుమార్ గౌడ్, బొట్టు శ్రీనివాస్, వివిధ గ్రామాల గౌడ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ టాస్ వేయడంలోనే కుట్ర ఉందంటున్న పాక్ మాజీ క్రికెటర్..

- ఇలాంటి ఐడియాలన్నీ మీకే వస్తాయా..?

ప్రపంచకప్లో తమ జట్టు ఘోర వైఫల్యమో లేక భారత్ బాగా ఆడుతుందన్న అక్కసో తెలియదు గానీ టీమిండియా విజయాలు పాకిస్తాన్ క్రికెట్ అభిమానులకు, మాజీ ఆటగాళ్లకు నిద్రలేని రాత్రు లను మిగుల్చుతు న్నాయి. ఈ ఫ్రస్ట్రేషన్లో ఏం మాట్లాడు తున్నారో ఎందుకు కామెంట్స్ చేస్తున్నా రో అర్థం కాని పరిస్థితుల్లో చిత్ర విచిత్ర మైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నిన్నా మొన్నటిదాకా వరల్డ్కప్లో భారత బౌలర్లకు బీసీసీఐ ప్రత్యేక బంతుల నిస్తుందని హసన్ రాజా అనే మాజీ క్రికెటర్ కామెంట్స్ చేయగా తాజాగా సికందర్ బఖ్త్ అనే మరో మాజీ క్రికెటర్.. రోహిత్ శర్మ టాస్ వేయడంలోనే అసలు కుట్ర దాగి ఉందని అంటున్నాడు.

వరల్ కప్ సెమీస్లో భారత్ న్యూజిలాండ్ను ఓడించిన తర్వాత సికందర్ జియో న్యూస్తో మాట్లాడుతూ 'నేను మీకు టాస్ సంద ర్భంగా జరుగుతున్న కుట్రను వివరించనా..? సాధారణంగా ఈ మెగా టోర్నీలో టాస్ వేస్తున్నప్పుడు మిగతా సారథులంతా తమకు దగ్గరగానే కాయిన్ విసురుతున్నారు. కానీ రోహిత్ మాత్రం వాళ్లు నిలుచున్న స్థానాలకు ముఖ్యంగా అపోజిషన్ కెప్టెన్కు చాలా దూరం విసురుతున్నాడు. దాంతో ప్రత్యర్థి సారథి వెళ్లి దానిని క్రాస్ చెక్ చేయడం లేదు. రిఫరీలు కూడా భారత్కు అనుకూలంగా వ్యవహ రిస్తున్నారు' అని వ్యాఖ్యానించాడు.

భారత్లో జరుగుతున్న వన్డే ప్రపంచకప్లో టాస్ కీలకపాత్ర పోషి స్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా టాస్ గెలిచిన సారథి మరో మాట లేకుండా మొదట బ్యాటింగ్ వైపునకే మొగ్గు చూపు తున్నాడు. బుధవారం కివీస్తో మ్యాచ్లో కూడా టాస్ కీలక పాత్ర పోషించింది. అయితే టాస్ గెలిచిన సారథులందరూ మ్యాచ్లూ గెలవలేదు. ఈ విషయాన్ని సికందర్ మరిచిపోయాడు. సికందర్ కామెంట్స్పై టీమి ండియా ఫ్యాన్స్ కూడా మండిపడుతున్నారు. ప్రపంచంలో ఎవరికీ రాని దిక్కుమాలిన ఐడియాలన్నీ పాకిస్తాన్ క్రికెటర్లకే వస్తాయని వాపోతున్నారు. తమ జట్టు ఓడిపోయిందనే బాధలో ఇతర జట్లపై అబాండాలు మోపుతున్నారని మండిపడుతున్నారు. భారత అభిమానులే కాదు పలువురు పాకిస్తాన్ మాజీలు కూడా ఈ టాస్ కుట్ర థీయరీని తీవ్రంగా తప్పుబడుతున్నారు. వసీం అక్రమ్, షోయబ్ మాలిక్, మోయిన్ ఖాన్లు సికందర్ చేసిన కామెంట్స్పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..'అసలు కాయిన్ ఎక్కడ పడా లన్నది ఎవరు డిసైడ్ చేస్తారు.? అతడి కామెంట్స్ చూస్తుంటే నాకే జిగుప్సాకరంగా ఉంది. నేను దీనిపై ఏ కామెంట్స్ చేయదలుచు కోలేదు..' అని అక్రమ్ చెప్పగా 'అతడు చెప్పేది చాలా తప్పు. ఏదో జనాల అటెన్షన్ తనమీద ఉండాలని వాగుతున్నాడు తప్ప అందులో ఏమీ లేద'ని మోయిన్ ఖాన్ అన్నాడు. షోయబ్ మాలిక్ అయితే 'అసలు దీని గురించి చర్చించడం వేస్ట్' అని చెప్పడం గమనార్హం.

సెంచరీతో సఫారీలను ఆదుకున్న మిల్లర్..

- ఆసీస్ ఎదుట ఈజీ టార్గెట్

వన్డే ప్రపంచకప్లో భాగంగా ఆస్ట్రేలియాతో కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న రెండో సెమీస్లో సౌతాఫ్రికా తడబడింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సఫారీలు.. ఆది నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయారు. దక్షిణాఫ్రికా మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ (116 బంతుల్లో 101, 8 ఫోర్లు, 5 సిక్సర్లు) సెంచరీతో ఆదుకోవడంతో ఆ జట్టు 49.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌట్ అయింది. హెన్రిచ్ క్లాసెన్ (48 బంతుల్లో 47, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. ఆసీస్ పేస్ ద్వయం మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్వుడ్లు ఆరంభం నుంచే సఫారీల పతనాన్ని శాసించారు.

ఈడెన్ గార్డెన్స్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాకు ఆదిలోనే షాకుల మీద షాకులు తాకాయి. ఈ టోర్నీలో అత్యంత పేలవమైన ఆటతీరుతో విసిగిస్తున్న కెప్టెన్ టెంబా బవుమా (3) తొలి ఓవర్లోనే ఔట్ కాగా 14 బంతులాడి మూడు పరుగులే చేసిన క్వింటన్ డికాక్ హెజిల్వుడ్ వేసిన ఆరో ఓవర్లో కమిన్స్ చేతికి చిక్కాడు. 31 బాల్స్ ఆడి ఆరు పరుగులే చేసిన డసెన్నూ హెజిల్వుడ్ ఔట్ చేయగా మార్క్రమ్ (10)ను స్టార్క్ పెవిలియన్ చేర్చాడు.

ఆదుకున్న క్లాసెన్ -మిల్లర్

24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన సఫారీ టీమ్ను క్లాసెన్-మిల్లర్లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్కు 95 పరుగులు జోడించారు. 19 ఓవర్ల పాటు వికెట్ల పతనాన్ని ఆపిన ఈ జోడీ కుదురుకుంటున్న క్రమంలో ఆసీస్ పార్ట్టైమ్ స్పిన్నర్ ట్రావిస్ హెడ్.. దక్షిణాఫ్రికాను మరోఉసారి దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో క్లాసెన్తో పాటు మార్కో జాన్సెన్ను ఔట్ చేశాడు.

మిల్లర్ సెంచరీ..

క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్నా మిల్లర్ పట్టుదలగా ఆడాడు. క్లాసెన్, జాన్సెన్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన గెరాల్ కొయెట్జ్ (39 బంతుల్లో 19, 2 ఫోర్లు) తో కలిసి ఏడో వికెట్కు 76 బంతుల్లో 53 పరుగులు జోడించాడు. కొయెట్జ్తో వికెట్ల మధ్య పరిగెత్తుతూనే వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు. 115 బంతుల్లో మిల్లర్ సెంచరీ పూర్తయింది. కానీ సెంచరీ తర్వాత మరుసటి బంతికే కమిన్స్ బౌలింగ్లో హెడ్కు క్యాచ్ ఇచ్చాడు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్కు మూడు వికెట్లు దక్కగా హెజిల్వుడ్, కమిన్స్, హెడ్లు తలా రెండు వికెట్లు తీశారు. హెజిల్వుడ్.. 8 ఓవర్లు వేసి ఏకంగా మూడు మెయిడిన్లు చేయడమే గాక 12 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీయడం గమనార్హం.

ఫైనల్ పోరుకు ప్రత్యేక అతిథిగా ప్రధాని..!

- లక్ష మంది హాజరైతే ఆయన వదులుకుంటాడా..? అంటున్న నెటిజన్లు

భారత్ వేదికగా జరుగుతున్న ఐసీసీ వన్డే వరల్డ్ కప్ తుది అంకానికి చేరుకుంది. కోల్కతాలో ఆస్ట్రేలియా - సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న మ్యాచ్ తర్వాత ఇక ఈ టోర్నీలో ఒకటే మ్యాచ్ మిగి లుంటుంది. రెండో సెమీస్ విజేత.. నవంబర్ 19న అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్తో జరుగబోయే మ్యాచ్లో అమీ తుమీ తేల్చుకోనుంది. అయితే ఫైనల్ పోరుకు విశిష్ట అతిథి రాను న్నట్టు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ ఫైనల్ను ప్రత్యక్షంగా వీక్షించనున్నట్టు దైనిక్ జాగరణ్ ఓ కథనంలో పేర్కొంది.

క్రికెట్ అభిమాని అయిన మోడీ గతంలో పలు సందర్భాల్లోనూ భారత్ ఆడిన మ్యాచ్లకు హాజరయ్యారు. ఇటీవల కాలంలో ఆయన భారత్ - ఆస్ట్రేలియా మధ్య మార్చిలో జరిగిన బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగానే జరిగిన నాలుగో టెస్టుకు ఆస్ట్రేలియా ప్రధానితో కలిసి హాజరైన విషయం తెలిసిందే. మోడీ రాకపై ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన రాకపో యినప్పటికీ ప్రధాని హాజరవుతారన్న కథనాలైతే వెలువడుతున్నాయి.

మోడీ రాకపై నెటిజన్లు భిన్న రీతిలో స్పందిస్తున్నారు. మోడీ రాకతో భారత్ ఒత్తిడికి లోనవవుతుందని కొంతమంది కామెంట్స్ చేస్తుండగా మరికొంతమంది మాత్రం లక్ష మంది హాజరుకాబోయే మ్యాచ్ను మోడీ ఎందుకు వదులుకుంటారని, ఎలాంటి జన సమీ కరణ లేకుండానే జనం దొరికితే ఫ్రీగా ప్రచారం చేసుకో వచ్చుననీ కామెంట్స్ చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఇస్రో.. చంద్ర యాన్ ప్రయోగం విజయవంతమైన ప్పుడు కూడా దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న మోడీ.. ఉన్నఫళంగా టీవీల ముం దుకు వచ్చి అందరినీ ఆశ్చ ర్యపరిచారని, భారత విజయాలలో ఆయన ప్రాతి నిధ్యమేమీ లేకున్నా మోడీ తప్పకుండా అక్కడ ప్రత్యక్షమవుతారని వాపో తున్నారు.

ఉరుగ్వేతో వరల్డ్ కప్ క్వాలిఫయర్.. మెస్సీ ఆడేనా..?

వరల్డ్ చాంపియన్ అర్జెంటీనా మరో మెగా సమరానికి సిద్ధమవు తోంది. ప్రపంచ కప్ 2026 క్వాలిఫయర్లో భాగంగా శుక్రవారం (నవం బర్ 17) ఉదయం ఉరుగ్వేతో తలపడనుంది. అయితే ఈ మ్యాచ్లో స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సీ ఆడతాడా? లేదా? అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే..? గాయాల కారణంగా మెస్సీ.. మేజర్ సాకర్ లీగ్లో ఇంటర్మియామి క్లబ్ తరఫున కొన్ని మ్యాచ్లకు దూరమ వ్వడమే అందుకు కారణం. దాంతో, ఉరుగ్వే మ్యాచ్లో అతడు ఆడడంపై సందిగ్ధత నెలకొంది. అయితే.. కోచ్ లూయిస్ స్కలోని గురువారం మీడియా సమావేశంలో మెస్సీ ఫిట్నెస్పై క్లారిటీ ఇచ్చాడు.

'మెస్సీ గాయాల నుంచి కోలుకున్నాడు. ప్రస్తుతానికి అతడు ఆరోగ్యంగానే ఉన్నాడు. మరో విషయం ఏంటంటే మెస్సీ 25 రోజుల క్రితం చివరి మ్యాచ్ ఆడాడు. ఇప్పటికైతే అతడు యథావిధిగా శిక్షణ తీసుకుంటున్నాడు. మైదానంలో చురుకుగా కదులుతున్నాడు. కాబట్టి ఆందోళన అవసరం లేదు' అని లూయిస్ తెలిపాడు.

అంతేకాదు అర్జెంటీనా బలమైన జట్టు అని, స్టార్ ఆటగాడు మెస్సీ లేకున్నా కూడా అర్జెంటీనా ప్రత్యర్థులను ఓడించగలదని లూయిస్ చెప్పు కొచ్చాడు. నిరుడు ఖతర్లో జరిగిన ఫిఫా వరల్ కప్లో మెస్సీ మ్యాజిక్ చేశాడు. ఉత్కంఠ రేపిన ఫైనల్లో అతడు రెండు గోల్స్ కొట్టాడు. అయితే.. కిలియన్ ఎంబాపే హ్యాట్రిక్తో ఫ్రాన్స్ పోటీలోకి వచ్చినా.. చివ రకు షూటౌట్లో 4-2తో అర్జెంటీనా గెలుపొందింది.

కాజోల్‌ను టార్గెట్ చేసిన ఆకతాయిలు..

మరో డీప్‌ఫేక్ వీడియో వైరల్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాపై ఓ మార్ఫింగ్ వీడియోను క్రియేట్ చేసి ఆకతా యిలు ఇబ్బంది పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన మరువకముందే మరో స్టార్ నటిని ఆకతాయిలు టార్గెట్ చేశారు. బాలీవుడ్ నటి కాజోల్పై ఓ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ అయ్యింది. కాజోల్ ఫేస్ను వాడుకుని ఫేక్ వీడియో సృష్టిం చారు ఆకతాయిలు. ఇందులో కాజోల్ మార్ఫింగ్ ముఖంతో ఉన్న ఆమె దుస్తులు మార్చుకున్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవు తుంది. కాగా దీనిపై నెటిజన్లు, కాజోల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఫేక్ వీడియో అని.. దీనిని నమ్మొద్దంటూ పోస్టులు పెడుతున్నారు.

రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్గా మారింది. ఇక దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలు వురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మొదలుకుని, విజయ్ దేవరకొండ నాగ చైతన్య, సాయి ధరమ్ తేజ్, మృణాల్ ఠాకూర్ ఇలా టాలీవుడ్ ప్రముఖులు అందరూ కూడా రష్మికకు మద్దతుగా నిలిచారు. దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎత్తైన కొండపై సమంత..

గ్లామరస్ పాత్రలతోపాటు లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్టులు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్గా కొనసాగుతోంది సమంత. యశోద సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్న సామ్.. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన శాకుంతలం సినిమాతో ప్రేక్షకులు, అభిమా నులను కొంత నిరాశకు గురి చేసింది. ఇటీవలే విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఖుషి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్తోపాటు హిందీ ప్రాజెక్ట్ సిటడెల్ వెబ్ సిరీస్లో నటిస్తోంది. ప్రొఫెషనల్ కమిట్మెంట్స్తో బిజీగా ఉండే సామ్ కొంతకాలంగా ఎక్కువ సమయాన్ని వెకేషన్లకు కేటాయిస్తుందని తెలిసిందే. ఈ బ్యూటీ తాజాగా ఓ ఎత్తైన కొండపై ఉన్న అరుగు మీద కూర్చుంది. పక్కనే మరో వ్యక్తి కూడా ఉన్నారు. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడి కెళ్లిందనే కదా మీ డౌటు. సామ్ పొరుగు దేశం భూటా న్కు స్నేహితులతో కలిసి టూర్ వేసింది. కొండపై నుంచి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ.. సరదా సమయాన్ని గడిపింది. ఇంతకీ సామ్ పక్కనే ఉన్న మరో వ్యక్తి ఎవరో తెలుసా..? డిజైనర్ క్రేషా బజాజ్. ఈ ఇద్దరితో కలిసి వెకేషన్లో ఉన్న ఇంకో వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం సిటడెల్ షూట్లో భాగంగా బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ అండ్ టీంతో ఇంగ్లాండ్లో దిగిన స్టిల్ను ఇన్స్టాగ్రామ్లో షేర్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. రాజ్-డీకే దర్శకత్వంలో సిటడెల్ ఇండియన్ వెర్షన్లో వరుణ్ధవన్, సమంత నటిస్తున్నారని తెలిసిందే.

మై నేమ్ ఈజ్ శృతిపై హన్సికా మోత్వానీ

పాపులర్ బ్యూటీ హన్సికా మోత్వానీ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి'. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వం వహి స్తున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్కు చక్కని స్పందన వస్తోంది. లేడి ఓరియెంటెడ్ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్టును వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మిస్తున్నారు. మై నేమ్ ఈజ్ శృతి నవంబర్ 17న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో చిట్చాట్ చేసింది హన్సికా మోత్వానీ. నాకు థ్రిల్లర్స్ అంటే చాలా ఇష్టం.. స్కిన్ మాఫియా చుట్టూ తిరిగే అంశాలపై ఫోకస్ పెట్టే డార్క్ థ్రిల్లర్ కథాంశంతో సినిమా సాగుతుంది. ఇలాంటి కాన్సెప్ట్తో సినిమా రావడం ఇదే తొలిసారి. ఇందులో శృతి యాడ్ ఏజెన్సీలో పని చేస్తుంది. శృతి ఏ విషయాన్ని అంత తేలికగా తీసుకోని ఓ ఫైటర్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.